





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 214 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 10 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 214 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 10 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## నవనీత కృష్ణాలంకారంలో రామయ్య ముగ్ధమనోహర రూపం





ఒంటిమిట్ట పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 9. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం ఉదయం నవనీత కృష్ణాలం కారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు,

వివరాలు 2లో..







- రాజధానిలోని వెలగపూడిలో చంద్రబాబు కొత్త ఇల్లు
- లాంఛనంగా శంకుస్థాపన
- హాజరైన చంద్రబాబు కుటుంబ సభ్యులు
- ముఖ్యమంత్రి కొత్త ఇంటి నిర్మాణ బాధ్యతలు ఎస్ఆర్ఆర్ సంస్థకు అప్పగింత

# సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణానికి భూమిపూజ..

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని అమరావతిలో సొంత ఇంటి నిర్మాణానికి సంకల్పించారు. భూమి పూజ కార్యక్రమం జరిగింది. చంద్రబాబు, నారా భువనేశ్వరి, నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియోను నారా లోకేశ్ తన యూట్యూబ్ చానల్ లో అప్ లోడ్ చేశారు. చంద్రబాబు రాజధాని ప్రాంతంలోని వెలగపూడిలో సొంతంగా 5 ఎకరాల స్థలం కొనుక్కున్నారు. సచివాలయం వెనుక ఉన్న ఈ-9 రహదారికి పక్కనే ఈ స్థలం ఉంది. ఓ రైతు నుంచి ఈ స్థలం కొనుగోలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని వెలగపూడిలో తన నూతన నివాసానికి పునాది రాయి వేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రతిష్టాత్మకమైన ఇంటి నిర్మాణ బాధ్యతను ఏ సంస్థకు అప్పగించారనే విషయం తాజాగా వెలుగులోకి

వివరాలు 2లో..



## మాజీ మంత్రి కాకాణికి హైకోర్టులో షాక్

- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసు
- కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- క్వాష్ పిటిషన్ పై విచారణ 2 వారాలకు వాయిదా



పెన్ పవర్ డెస్క్:క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ముందస్తు బెయిల్ ను నిరాకరించింది. పోలీసుల అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన మరో పిటిషన్ (క్వాష్ పిటిషన్)పై విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

వివరాలు 2లో..

## జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు

- జగన్ లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్న రవీంద్ర
- డిస్టిలరీలు, మద్యం షాపులను హస్తగతం చేసుకున్నారని మండిపాటు
- నూతన ఎక్సైజ్ పాలసీకి తాము శ్రీకారం చుట్టామని వెల్లడి

వివరాలు 2లో..



## మహిళల బట్టలు కూడా ఊడదీస్తామనే విధంగా జగన్ మాటలు ఉన్నాయి

- పోలీసుల బట్టలు ఊడదీస్తామన్న జగన్
- మహిళల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ మాటలు ఉన్నాయన్న భవాని
- ఈ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:పోలీసుల బట్టలు ఊడదీస్తామన్న వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలపై ఏపీ పోలీసు అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించిన పోలీసు అధికారుల సంఘం జగన్ వ్యాఖ్యలను ఖండించింది. ఈ సందర్భంగా మహిళా

వివరాలు 2లో..



## జగన్ ను లేకుండా చేయాలనే కుట్ర జరుగుతోంది

- జడ్ ప్లస్ సెక్యూరిటీలో ఉన్న జగన్ కు కనీస భద్రత కూడా కల్పించడం లేదన్న శ్రీకాంత్ రెడ్డి
- జగన్ ఇంటి వద్ద కూడా సరైన భద్రత లేదని విమర్శ
- జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అంటున్నారని అనితపై మండిపాటు
- అన్యాయంగా పనిచేస్తున్న పోలీసుల గురించే జగన్ మాట్లాడారని వ్యాఖ్య
- పలువురు ఐపీఎస్ లకు పోస్టింగ్ లు కూడా ఇవ్వలేదని విమర్శ



వివరాలు 2లో..

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- హైదరాబాద్, అమరావతి మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే
- తాజాగా రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం



పెన్ పవర్ డెస్క్: కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు

వివరాలు 2లో..



# ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ కేడర్ వినాశనమే లక్ష్యంగా ఏపీ అధికారులు పనిచేస్తున్నారని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మండిపడ్డారు. అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని అన్నారు. అన్నీ గుర్తు పెట్టుకుంటామని, అందరినీ గుర్తు పెట్టుకుంటామని... అక్రమ కేసులు పెడుతూ, వేధింపులకు గురి చేస్తున్న ఎవరినీ ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను కడపలో అవినాశ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినాశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అంజాద్ బాషాను అవినాశ్ పరామర్శించారు. తీవ్రవాది మాదిరి

వివరాలు 2లో..

- మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను పరామర్శించిన అవినాశ్
- అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపాటు
- కూటమి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని మండిపాటు

## ఢిల్లీ ఏపీ భవన్ లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీ



- బియ్యం నాణ్యతను పరిశీలించిన మంత్రి నాదెండ్ల
- బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై ఆగ్రహం
- ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న దుకాణం సీజ్
- ఇకపై ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దుకాణం నడుస్తుందని ప్రకటన

వివరాలు 2లో..

## టీడీపీ పగ్గాలు లోకేశ్ కి అప్పగించాలి

- మరోసారి వర్మ వ్యాఖ్యల కలకలం
- కాకినాడ జిల్లా టీడీపీ ఆఫీసులో ప్రజాదర్బార్
- లోకేశ్ యువగళం పాదయాత్ర పార్టీ విజయానికి దోహదం చేసిందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని ఇటీవల వ్యాఖ్యానించి కలకలం రేపిన వర్మ... తాజాగా లోకేశ్ కు టీడీపీ పగ్గాలు అప్పగించాలని అన్నారు. కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడుతూ... పార్టీకి లోకేశ్ నాయకత్వం ఎంతో అవసరమని, లోకేశ్ తెలుగుదేశం పార్టీ

వివరాలు 2లో..




## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాన్ని అతలాకుతలం చేసిందని విమర్శ
- పాక్ సహా వివిధ దేశాల కంటే పెట్రోల్ ధరలు మన దేశంలోనే ఎక్కువగా ఉన్నాయన్న కేటీఆర్
- అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని విమర్శ

పెన్ పవర్ డెస్క్:కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరిం చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని

వివరాలు 2లో..



## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు




- విభజన సమయంలో ఏపీకి కేటాయించిన డీవోపీటీ
- క్యాట్‌ను ఆశ్రయించి పదేళ్లు తెలంగాణలో విధులు నిర్వర్తించిన రొనాల్డ్ రాస్
- మరోసారి క్యాట్‌ను ఆశ్రయించడంతో రొనాల్డ్ రాస్‌కు అనుకూలంగా తీర్పు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవర్ కోసం ప్రతిపక్షాల పాకులాట

మూడేళ్లలో మేము పవర్ లోకి వస్తున్నాం . మీ సంగతి చూస్తాం.ఇంకా నాలుగేళ్ల టైముంది. కళ్ళు మూసుకుంటే నాలుగు రోజులుగా అయిపోతాయి. మళ్లీ మనమే పవర్ లోకి వస్తాం .రాగానే వాళ్ల తోలు తీస్తాను. ఆ ఎస్ ఐ పేరు గుర్తుపెట్టుకోండి . మూడేళ్ల తర్వాత పవర్ లోకి రాగానే వాడిచేత మీకు సెల్యూట్ కొట్టిస్తా. తెలుగు రాష్ట్రాల్లో ఈమధ్య బాగా వినబడుతున్న మాటలు ఇవి. ఏపీలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతిరోజు మూడేళ్లలో పవర్ లోకి వచ్చేస్తాం రాగానే వాడి సంగతి చూస్తాం. వీడి సంగతి చూస్తాం . అది కట్టిస్తాం . ఇది పడగొడతాం అని హామీల మీద హామీలు ఇస్తున్నారు.లో ఉన్న ఈ పొలిటికల్ పార్టీల ధైర్యం ఏమిటో మాత్రం ఎవరికి అర్థం కావటం లేదు. క్యాడర్ లో ఊపు తేవడానికి , నమ్మకం కలిగించడానికి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారా .? లేక అధికార పక్షాన్ని బెదిరించి మైండ్ గేమ్ ఆడుతున్నారా అన్నది జనంలో చర్చ నడుస్తోంది. ప్రభుత్వం చేస్తున్నది తప్పు అని అనిపిస్తే ఆ తప్పుని అడ్డుకోవడంపై విపక్షాలు దృష్టిపెట్టడం లేదు. మేము వచ్చాక అలా చేస్తాం, ఇలా చేస్తాం అని బెదిరించడం చాలా మామూలు అయిపోయింది. అంటే మూడేళ్ల తర్వాత వీళ్ళు వస్తే మళ్లీ పగ ప్రతీకారాలు కొనసాగుతాయన్నమాట.ఇప్పుడు వాళ్ళని వీళ్ళు వేసుకుంటారు. మూడేళ్ల తర్వాత వీళ్లు వాళ్ళని వెంటాడుతారు అన్నమాట. అధికారంలోకి వస్తే ఏం చేస్తాము అన్నది పొలిటికల్ పార్టీలేవి చెప్పడం లేదు. రెండు మూడేళ్లలో మేము అధికారంలోకి వచ్చేస్తున్నాం . మేము ఆ బుక్ లో రాస్తున్నాం ఈ బుక్ లో రాస్తున్నాం. రాగానే వాళ్ల సంగతి చూస్తాం. తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీలు ఒక రౌడీ గ్యాంగ్ లాగా తయారయ్యాయి. అసలు వీళ్ళ కాన్ఫిడెన్స్ ఏంటో అర్థం కాదు. ముఖ్యంగా ఏపీలో జగన్మోహన్ రెడ్డి కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఆరో నెలలోనే మొదలుపెట్టేశారు. నెక్స్ట్ మనమే అధికారంలోకి వస్తాం. రాగానే వాళ్ల సంగతి చూస్తాం. ప్రభుత్వానికి నాలుగున్నర సంవత్సరాలు సమయం ఉంది.164 సీట్లు ప్రభుత్వానికి ఉన్నాయి. నాలుగేళ్ల తర్వాత ఏం జరుగుతుందో ఎవడికి ఏం తెలియదు. అసలు ప్రభుత్వం ఏర్పడి ఇంకా 9 నెలలు మాత్రమే అయింది. కానీ జగన్మోహన్ రెడ్డి అప్పుడే తొందరపడి పోతున్నాడు. నాలుగేళ్లలో మనమే అధికారంలోకి రాబోతున్నాం రాగానే . వాడి సంగతి తెలుస్తాను. వీడి సంగతి తెలుస్తాను అని హెచ్చరిస్తూ ఉంటారు. ముఖ్యంగా పోలీసు అధికారుల్ని%ళా%. జగన్ పేరు పెట్టి మరి ఓ వీధి రౌడీలాగా వార్నింగ్ ఇస్తూ ఉంటారు.సరే కార్యకర్తలకు కాన్ఫిడెన్స్ నింపడానికి . మనం అధికారంలోకి రాబో తున్నాం ధైర్యంగా ఉండండి అని చెప్పొచ్చు. ప్రభుత్వాలు నిన్ను గాక మొన్న ఏర్పడ్డాయి. ఆంధ్రాలో గట్టిగా 9 నెలలు అవ్వలేదు.అప్పుడే జగన్ 2029 లో నేనే అధికారంలోకి వస్తానని పాట పాడుతున్నాడు. ఆయనకు అంత తొందర ఎందుకో అర్థం కాదు. అధికారం లేకుండా ఉండలేకపోతున్నాడా? లేక నిత్యం భ్రమల్లో%ళా%. ఊహల్లో బతుకుతున్నాడఇక తెలంగాణ విషయానికొస్తే బి ఆర్ ఎస్ అంచనాలకు మించి ఓవర్ కాన్ఫిడెన్స్ తో ఉంది. రేవంత్ సర్కార్ వైఫల్యాలు బి ఆర్ఎస్ లో విశ్వాసాన్ని నింపేసేయ్. ఎన్నికలకు ఇంకా మూడున్నర సంవత్సరాలు సమయం ఉంది. అయినా సరే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆగలేకపోతున్నారు. అసలు రేపు ఎల్లుండో ఎన్నికలు జరిగిపోతున్నట్టతాము తిరిగి అధికార పీఠాల్లోకి ఎక్కి కూర్చున్నట్లు వీరావేశంతో హామీలు ఇస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కనే ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ స్థలం విషయంలో

ఒక పక్క ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం వివరణ ఇస్తుండగానే . మరోవైపు కేటీఆర్ కాంగ్రెస్ ఏం మాయ చేసినా సరే అక్కడ స్థలాలు ఎవరూ కొనవద్దు. మరో మూడు ఏళ్లలో మన ప్రభుత్వం వస్తుంది ఆ స్థలాన్ని మేము వెనక్కి లాక్కుంటాం అని హెచ్చరిస్తారు. ఆ 400 ఎకరాలు మన ప్రభుత్వం ఎకో పార్క్ కట్టిస్తుంది హామీ ఇచ్చేస్తారు.ఆంధ్ర, తెలంగాణలో ప్రతిపక్షాల ధైర్యం ఏంటో అర్థం కాదు. గతంలో ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాము. ముఖ్యమంత్రిగా పని చేసాము. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాము. మర్యాదగా మాట్లాడాలి. అన్న ధ్యాస ఏ కొసానా లేదు. మూడేళ్లలో మేం అధికారంలోకి వస్తున్నాము. నాలుగేళ్లలో పవర్ లోకి వస్తాము. వాడి తోలు తీస్తాము. వీడు తోలు తీస్తాము. ఆ బుక్ లో రాస్తున్నాము ఈ బుక్ లో ఎక్కిస్తున్నాము . ఇలా ఒక రౌడీ గ్యాంగులు తరహాలో హెచ్చరికలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతీకార రాజకీయాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది.దీనికి ప్రధాన కారణం ఏ ప్రభుత్వమైనా ఐదేళ్లకు మించి ఉన్నదని అందరి నమ్మకం. వేలకోట్ల రూపాయలు అప్పులు తెచ్చి సంక్షేమ పథకాల అమలు చేస్తూ . ప్రజలను సంతృప్తి పరచలేక కచ్చితంగా ప్రభుత్వంలో ఉన్న ఏ పార్టీ అయినా ఐదేళ్లకు ఓడిపోక తప్పదు . కనుక జనం ప్రచారం న్యాయంగా మళ్ళీ మనకే ఓటేస్తారు . అందుకే అధికారం మనకు వచ్చేస్తుంది అనే ధీమాతో . ఓడిపోయిన మరుసటి రోజు నుంచే సిగ్గు ఎగ్గు లేకుండా మళ్లీ మనదే అధికారం అని చెప్పు తిరుగుతుంటాయి పార్టీలు. అసలు ప్రజలు మనల్ని ఎందుకు ఓడించారు . వేరే వాళ్ళకి ఎందుకు అధికారమిచ్చారు అన్న సమీక్ష చేయకుండా ప్రభుత్వాలకి ఏడాది నిండకుండానే వీళ్లు వచ్చే ఎన్నికల్లో మాదే అధికారంలో ప్రకటనలు చేస్తున్నారు.

# నవనీత కృష్ణాలంకారంలో రామయ్య ముగ్ధమనోహర రూపం





- మొదటి పేజీ తరువాయి
కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరిం టెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు

**పెన్ పవర్ డెస్క్:**ఎక్సైజ్ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్... లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారని చెప్పారు. కొత్త ఎక్సైజ్ పాలసీ పేరుతో వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని దుయ్యబట్టారు. తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీలో నిర్వహించిన ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిస్టిలరీల దగ్గర నుంచి మద్యం షాపుల వరకు మొత్తం హస్తగతం చేసుకున్నారని రవీంద్ర మండిపడ్డారు. జే బ్రాండ్ మద్యంతో లివర్, కిడ్నీ సమస్యలతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. డ్రా నిర్వహించి అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాలను కేటాయించామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు ఈగిల్ టీమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు.

## మహిళల బట్టలు కూడా ఊడదీస్తామనే విధంగా జగన్ మాటలు ఉన్నాయి

- మొదటి పేజీ తరువాయి
పోలీసు అధికారిణి భవాని జగన్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "పోలీసులందరి బట్టలు ఊడదిస్తానని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్న మాటలు... మహిళా పోలీసుల బట్టలు కూడా ఊడదీస్తామనే విధంగా ఉన్నాయి. మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి. పోలీసుల్లో మహిళలు కూడా ఉన్నారనే విషయం జగన్ కు తెలియదా? ముఖ్యమంత్రిగా పని చేసిన మీరే ఇలా మాట్లాడితే... పబ్లిక్ లో అందరూ ఏమనుకుంటారనే దాన్ని మీరే ఆలోచించాలి. తన వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని పోలీసు అధికారుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నా" అని చెప్పారు.

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి
దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు.పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశ ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అరకొర నిధులతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అధిక ఆదాయం సమకూరుస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.

## జగన్ ను లేకుండా చేయాలనే కుట్ర జరుగుతోంది

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను లేకుండా చేయాలని చూస్తున్నారంటూ ఆ పార్టీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. జగన్ పర్యటనల్లో భద్రతా వైఫల్యాలు కనిపిస్తున్నాయని అన్నారు. జడ్ ప్లస్ రక్షణలో ఉన్న జగన్ కు కనీస భద్రత కూడా కల్పించడం లేదని విమర్శించారు. జగన్ ను లేకుండా చేయాలనే లక్ష్యంతో కుట్రపూరితంగా ఇలా చేస్తున్నారని అన్నారు. జగన్ ఇంటి దగ్గర కూడా సరైన భద్రతను కల్పించడం లేదని మండిపడ్డారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతపక్ష నేతగా, ఒక పార్టీ అధ్యక్షుడిగా జగన్ ను చూడటం లేదని విమర్శించారు. జగన్ పర్యటనల గురించి ముందస్తు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. మండలానికి ఒకరిని చంపితే కానీ భయం రాదనే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. అన్యాయంగా వ్యవహరిస్తున్న పోలీసుల గురించి మాత్రమే జగన్ మాట్లాడారని... నిజాయతీగా పనిచేసే పోలీసులకు తాము సెల్యూట్ చేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ముగ్గురు డీజీ స్థాయి అధికారులకు పోస్టింగ్ లు ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. పలువురు ఐపీఎస్ లకు పోస్టింగ్ లు

ఇవ్వలేదని... దాదాపు 200 మంది పోలీసు అధికారులను వీఆర్ లో పెట్టారని మండిపడ్డారు. దీనిపై పోలీసు సంఘాల నేతలు మాట్లాడాలని అన్నారు. 11 వందల మంది పోలీసులతో జగన్ పర్యటనకు భద్రత ఏర్పాటు చేశామని హోం మంత్రి అనిత చెప్పడం కరెక్ట్ కాదని చెప్పారు. మాట్లాడితే పులివెందుల ఎమ్మెల్యే అని అనిత అంటున్నారని... ఆయన ఒక మాజీ ముఖ్యమంత్రి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. డ్రామాలు చేయాల్సిన అవసరం తమకు లేదని... జగన్ వచ్చిన హెలికాప్టర్ ను జనాలు ఎలా చుట్టుముట్టారో చూడాలని చెప్పారు.

## ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు

- మొదటి పేజీ తరువాయి
అహ్మద్ బాషాను ముంబైకి వెళ్లి తీసుకొచ్చారని మండిపడ్డారు. అహ్మద్ బాషాను అరెస్ట్ చేసిన తర్వాత టీడీపీ నేతలు సంబరాలు చేసుకోవడం దారుణమని అన్నారు. తప్పుడు కేసు పెట్టి అహ్మద్ ను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కడపలో టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.

## టీడీపీ పగ్గాలు లోకేశ్ కి అప్పగించాలి

- మొదటి పేజీ తరువాయి
రథసారథిగా నియమించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. లోకేశ్ యువగళం పాదయాత్రతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారని, అది పార్టీ విజయానికి దోహదం చేసిందని వర్మ అన్నారు. అంతేకాకుండా పార్టీ భవిష్యత్తు కోసం 2047 ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లోకేశ్ నాయకత్వానికి కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

మంత్రి నారా లోకేశ్ చాలాకాలంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, పల్లా శ్రీనివాసరావు ఏపీ టీడీపీ చీఫ్ గా ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి
నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

## ఢిల్లీ ఏపీ భవన్ లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీ

**పెన్ పవర్ డెస్క్:**ఢిల్లీలోని ఏపీ భవన్ లో ఉన్న పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉంచిన బియ్యం నాణ్యతను పరిశీలించారు. బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ పేరుతో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఆ దుకాణాన్ని సీజ్ చేశారు. ఏపీ భవన్ లో నెల రోజుల్లో ప్రభుత్వ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి అక్కడిక్కడే ప్రకటించారు. ఇకపై ఏపీ భవన్ లోని దుకాణం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోనే నడుస్తుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మంత్రి నాదెండ్లతో పాటు పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు

**పెన్ పవర్ డెస్క్:**సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో రొనాల్డ్ రాస్‌ను డీవోపీటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణలోనే విధులు నిర్వర్తించారు. అయితే, గత ఏడాది డీవోపీటీ తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు.అయితే, తనను తెలంగాణలోనే కొనసాగించాలంటూ ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్ తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేసింది.క్యాట్‌లో ఏఐఎస్ అధికారి శివశంకర్ కంటెంప్ట్ పిటిషన్

క్యాట్ ఆదేశాలను డీవోపీటీ అమలు చేయడం లేదంటూ ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలని, నాలుగు వారాల్లో ఉత్తర్వులు జారీ చేయాలని డీవోపీటీని క్యాట్ ఆదేశించింది. డీవోపీటీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ గడువు కోరడంతో నాలుగు వారాల్లో ఉత్తర్వులు ఇవ్వాలని మరోసారి క్యాట్ ఆదేశించింది.

## సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణానికి భూమిపూజ..

- మొదటి పేజీ తరువాయి
వచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ కీలకమైన ప్రాజెక్టును ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. సచివాలయం వెనుక E9 రహదారి పక్కన 1,455 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ జి ప్లస్ 1 భవనం డిజైన్, నిర్మాణ పనులను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ పర్యవేక్షించ నుంది. ఏడాదిలోపు ఈ నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఈ నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షిస్తారని సమాచారం. ఇప్పటికే హైదరాబాద్, నారావారిపల్లెలో నివాసాలు కలిగి ఉన్న చంద్రబాబు, ఇప్పుడు రాష్ట్ర రాజధాని అమరావతిలో సొంతిల్లు నిర్మించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదిలా ఉండగా, కుప్పంలో కూడా ఆయన మరో నివాసాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ గతంలో చేపట్టిన పెద్ద ప్రాజెక్టుల అనుభవం దృష్ట్యా, చంద్రబాబు తన కొత్త ఇంటి నిర్మాణ బాధ్యతలను వారికి అప్పగించినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో ఈ నిర్మాణానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి.

# 14న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు..

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..**

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 9 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీ సోమవారం రోజున డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. సోమవారం ఉదయం 9.00 గం.లకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్, మెయిన్ రోడ్డు వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉదయం 10.00 గం.లకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎస్.సి నాయకులు, జిల్లా అధికారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా

**అంతా జగన్నాటకమే..హెలికాప్టర్ వివాదంపై హోం మంత్రి ఫైర్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 9 :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విశాఖపట్నం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ..వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి డ్రా మాలాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా అంటూ ఫైర్ అయ్యారు. గతంలో ఐపీసీ కన్నా వైసీపీ కోడ్ అమలైందన్నారు. రాప్తాడు నియోజకవ ర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి అక్కడి పరి స్థితుల దృష్ట్యా 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీవీఐపీ తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని ఆరోపిస్తోందని. వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు.మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారు.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నార ని.ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకు న్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టా ర్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మో హన్ రెడ్డిని ప్రశ్నించినందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాల ని.కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు.పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైన దేనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 2526 హత్యలు జరిగాయని.అక్కడికి వెళ్తా న్నా కూడా.తాము ప్రొటెక్షన్ ఇస్తామని తెలి పారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయం గా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సంద ర్భంగా హోంమంత్రి అనిత గుర్తు చేశారు.

# ఉపముఖ్యమంత్రి అడవి తల్లి బాట. పర్యటన విజయవంతం :జనసేన ఇంచార్జి చిరంజీవి.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 9.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామంలో అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్. ఏజెన్సీ పర్యటన దిగ్విజయంగా కొనసాగిందని,ఒకపక్క పెద్ద కుమారుడు పుట్టినరోజు, మరోపక్క చిన్న కుమారుడు అగ్ని ప్రమాదం జరిగినకూడా గిరిజనుల క్షేమమే పరమావధిగా యాత్ర కొనసాగించిన పవన్ కళ్యాణ్.కి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాకముందే సుమారు వెయ్యి కోట్ల పై చిలుకు అభివృద్ధి పనులు చేపట్టడం కూటమి. ప్రభుత్వానికే సాధ్యమని ప్రజలు గమనించాలని కూటమి ప్రభుత్వం తరుపున విజయవంతం చేసిన జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ వంపూరు గంగులయ్యకి,తెలుగుదేశం పార్టీ ఇంచార్జి %విజయనగరం ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సివేరి దొన్ను దొరకి,తెలుగుదేశం పార్లమెంట్ జీసీసీ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్. కి బిజెపి ఇంచార్జి మఠం శాంత కుమారికి,జనసేన పార్టీ నాయకులకు, ప్రజలకు అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి, మీడియా మిత్రులకుజనసేన పార్టీ తరఫున.ఇంచార్జ్ చెట్టి చిరంజీవి. ధన్యవాదములు.తెలిపారు



## పర్యాటక అధికారులతో సమీక్షా సమావేశం

**పర్యాటక నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా.. మంత్రి అచ్చెన్న**

**కోటబొమ్మాళి, పెన్ పవర్, ఏప్రిల్ 9.** బుధవారం, కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్లో పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత రంగాన్ని, జిల్లాలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మార్గ నిర్దేశం చేశారు. టెక్కలిలో పట్టు మహాదేవ్ కోనేరు, భావనపాడు బీచ్, కొత్తపేట కొండ, వీటితోపాటే, టెక్కలిలో దివంగత నేత మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు పేరిట నెలకొల్పిన పార్కు అభివృద్ధికి చర్యలు చేపడుతూ, సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా నక్షత్ర హోటళ్ల ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఆయా ప్రాంతాలను స్వయంగా పరిశీలించి నివేదిక అందజేయాలని పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. నియోజకవర్గాన్ని పర్యాటక నియోజకవర్గంగా చేయాలని, ఆయన ప్రాంతాలకు పర్యటకులు వచ్చేవారంతా ఆనందాలను, ఆహ్లాదాన్ని పంచుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈ సమావేశంలో ఈఈ రమణ,జెఈ మన్మథరావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం

- జిల్లా స్థాయి రెవెన్యూ వర్క్ షాప్ లో వివిధ అంశాలపై
- రెవెన్యూ సమస్యల పరిష్కారంలో వ్యూహాత్మ కంగా వ్యవహరించాలి
- డేటా బేస్ మేనేజ్మెంట్ ద్వారా ఆక్రమణల క్రమబ ద్దీకరణ ప్రక్రియను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,ఏప్రిల్ 09 :** తాత్కాలిక, దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది వ్యూహా త్మకంగా వ్యవహరించాలని, పారదర్శకత లో పించకుండా ప్రక్రియలను వేగవంతంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగ్ హాలు లో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి రెవె న్యూ వర్క్ షాప్ లో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. రెవెన్యూ పరమైన అన్ని అంశా లపై, నిబంధనలపై, ప్రభుత్వం జారీ చేసే జీవోల పై క్షేత్రస్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ అవగాహన కలిగి ఉండాలని,సవరణలు, మా ర్పులపై అప్ డేట్ అవుతూ ఉండాలని సూచిం చారు. ప్రజల అవసరాలు, ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుగుణంగా సరళతర విధానంలో ప్రక్రియలను నిర్వహించాలని హితవు పలికారు. వర్క్ షాప్ లో భాగంగా ఆక్రమణల క్రమబద్దీ కరణ, భూముల బదలాయింపు, సర్వే, మ్యుటే షన్, రిజిస్ట్రేషన్, గిఫ్ట్ డీడ్, కన్వెయన్స్ డీడ్, 22ఏ జాబితా, ప్రభుత్వ భూముల ఆక్రమణ – చర్యలు, 27, 30, 296, 388 వంటి జీవోల అమల్లో అనుసరించాల్సిన విధానాలపై రెవె న్యూ సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ క్రమబద్దీకరణ పథ కం, 2025 ద్వారా వీలైనంత మందికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. 15 అక్టోబర్ 2019 కంటే ముందు ఆక్రమించుకున్న వారికి ప్రభు త్వం కల్పించిన వెసులుబాటు గురించి తెలపా లని, పూర్తి సహకారం అందించాలని సూచిం చారు. గాజువాక ప్రాంతంలోని ఇళ్ల స్థలాల క్రమబద్దీకరణ గురించి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.30(296, 388) ఆధారంగా ప్రక్రియ ను త్వరితగతిన చేపట్టాలని రెవెన్యూ సిబ్బం దికి చెప్పారు. జిల్లాలోని ఇప్పటికే ఆక్రమణలకు గురైన భూములను గుర్తించి నిబంధనల ప్రకా రం క్రమబద్ధీకరించాలని సూచించారు. కన్వెయె న్స్ డీడ్ ఆధారంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, దీనికి రిజిస్ట్రేషన్ శాఖ సహకారం అందించాలని ఈ సందర్భంగా సంబంధిత అధి కారులను ఆదేశించారు.ఎన్.ఐ.సి. సహాయంతో డేటా బేస్ మేనేజ్మెంట్ నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించాలని, ఫ్లాట్ విధానం అమలు చేయాలని సూచించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న వివి ధ సమస్యలను తహశీల్దార్లు, డీటీలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇనాం భూములు, దేవా దాయ శాఖ పరిధిలోని భూముల విషయంలో వివరాలు సరిపోలటం లేదని, జీవో నెం.30, 296, 388 అమల్లో ఎదురవుతున్న సమస్యల ను వివరించారు. 22ఏ జాబితాలను వెబ్ ల్యాం డ్ లో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకుం టే బాగుంటుందని పలువురు తహశీల్దార్లు సూచించగా ప్రభుత్వానికి నివేదించి తదుపరి చర్యలు చేపడతామని కలెక్టర్ బదులిచ్చారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ బాలకృష్ణ, భీమిలి, విశాఖపట్టణం ఆర్డీవోలు సంగీత్ మాధుర్, పి. శ్రీలేఖ, సర్వే శాఖ ఏడీ సూర్యారావు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఎన్.ఐ.సి. అధికారి పాషా, ల్యాండ్ సెక్షన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి లబ్ధిదారుల ఖాతాలు తక్షణం తెరవాలి..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 9 :** జిల్లాలో బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరు అయిన యూనిట్ల మేరకు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు తక్షణం తెరవాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. బిసి యూనిట్ల ఏర్పాటు పై మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి బిసి స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభిస్తారన్నారు. జిల్లాలో కనీసం 8 కోట్ల రూపాయల విలువ మేరకు యూనిట్లు ప్రారంభం కావాలని ఆయన ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ పరిధిలో గల బ్యాంకులతో సమన్వయం చేసుకుని లబ్ధిదారుల ఖాతాలను తక్షణం ప్రారంభించాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ అన్ని బ్యాంకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఖాతాలు తెరవడంలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలలో భాగంగా బ్యాంకులు ఉదారంగా బ్యాంకు ఖాతాలు ప్రారంభించి స్వయం ఉపాధి అవకాశాలకు బాట వేయాలని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆయా మండలాల వారీగా కేటాయించిన యూనిట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాలకొండ మండలానికి 52, గరుగుబిల్లి 87, కొమరాడ 50, సీతానగరం 35, సాలూరు 42, గుమ్మలక్ష్మీపురం 14, కురుపాం 5, భామిని 23, జియ్యమ్మవలస 3. మిగిలిన మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో చర్యలు వేగవంతం చేసి 11వ తేదీ నాటికి సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ గడ్డెమ్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్ విజయ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమకట్టడాలు నిషేధించాలి.
# గిరిజన సంఘాలు..



**గుమ్మలక్ష్మి పురం. ఏప్రిల్ 09 పెన్ పవర్ :** మండల కేంద్రంలో గల, ఎల్విన్ పేట పంచాయితీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న నేతేటి. ఈశ్వరరావు అలియాస్ చంటి, అనే వ్యక్తి కళింగ వైశ్య (బి.సి.డి) కులానికి చెందిన గిరిజనేతరుడు ఈయన అక్రమ కట్టడాలను నిషేధిస్తూ, రెవెన్యూ శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ అలాగే పోలీస్ శాఖ,అటవీశాఖ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా అక్రమంగా కట్టే భవనం ముందు నోటీసు బోర్డును బుధవారం నాడు పెట్టడం జరిగినది. ఈ విషయంలో మన్యం జిల్లాలో ఉన్న గిరిజన జే.ఏ.సి మరియు అన్ని గిరిజన సంఘాలు సంయుక్తంగా పోరాటం చేసి, గ్రీవెన్స్ లో ఫిర్యాదులు చేసి అక్రమ కట్టడాలను నిషేధించి వాటిని నిరుపేద ఇల్లు లేని గిరిజనులకు అధికారికంగా ప్రభుత్వ పెద్దల సమక్షంలో అప్పజెప్పాలని అన్ని సంఘాలు వారు సంయుక్తంగా కోరడమైనది.

## సంగమేశ్వర స్వామి దర్శించుకున్న జిల్లా జడ్జి





**వంగర పెన్ పవర్ఏప్రిల్ 9 :** పూర్వం బలరామ స్వామితో ప్రతిష్టించిన పంచలింగాల్లో ఒక్కటైన శ్రీ సంగాం సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని. జిల్లా జడ్జి తిరుమలరావు వారిసతీ మణి వెంకటలక్ష్మి బుధవారము శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి టెంకాయ పాలాభిషేకం పంచ అమృతాలతోస్వామివారిని అభిషేకం చేసి స్వామివారికి బిల్వపత్ర విభూది పుష్పాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు సిద్ధాంతం గణపతి వీరికి తీర్థప్రసాదాలు ఇచ్చి ఇరువురిని ఆశీర్వదించారు. వీరితో పాటుగా స్థానిక ఎస్సైషేక్ శంకర్ పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ పనులను పరిశీలించిన విజిలెన్స్ ఎస్పీ





**కురుపాం ,పెన్ పవర్, ఏప్రిల్ 09:** విజిలెన్స్ డిజి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు మరియు వారి ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చేపట్టిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు యొక్క పనులను పరిశీలనలో భాగంగా కురుపాం గ్రామం మరియు మండలం పరిధిలో నిర్మాణములో వున్న పాఠశాల పరిశీలించడం జరిగింది. పనుల పరిశీలనకు విచ్చేసిన ఎస్పీ, ఆమోదము పొందిన ప్లాన్ల ప్రకారం నిర్మాణములు జరుగుతున్నది లేనిది తనిఖీ చేస్తున్నామని, నాణ్యత పరీక్షలు చేసిన పిదప పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడగా, తాగు నీరు సమస్య, రాత్రి సమయాలలో లైటింగ్ లేకపోవడం, కాంపౌండ్ వాల్, కిటికీలకు గ్రిల్ లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులు చెప్పగా, తగు చర్యలు తీసుకోవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. తనిఖీల లో విజిలెన్స్ డిఇ సత్యన్నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ మణిరాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.లక్ష విలువైన కంప్యూటర్ సామాగ్రి యూబీఐ వితరణ

- ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 9 :** కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద లక్ష రూపాయలు విలువైన కలర్ మరియు బ్లాక్ అండ్ వైట్ ప్రింటర్లు,స్కానర్లను విరాళంగా యూబీఐ అందించినట్లు ప్రాజెక్ట్ అధికారి అశు తోష్ శ్రీవాస్తవ తెలిపారు. బుధవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం అధికారుల నుంచి ఆయన కంప్యూటర్ సామాగ్రిని, ప్రింటర్లను స్వీకరించారు. వీటిని పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని వసతి గృహాలకు వినియోగిస్తామని పీఓ తెలిపారు. సిఎస్ఆర్ కింద సామాగ్రిని యూబీఐ శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారులు, బెలగాం యూనియన్ బ్యాంక్ మేనేజర్ అందజేయడం పట్ల ప్రాజెక్ట్ అధికారి హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ సంస్కరణలను వేగవంతం



- ప్రైవేటుకరణ. పర్మినెంట్ ఉద్యోగ కాంట్రాక్ట్ కార్మికుల ఉత్తరాంధ్ర సదస్సు ఈనెల 12వ తేదీ

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 9:-.** అల్లూరి జిల్లా విద్యుత్ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల జిల్లా గౌరవ అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ ఈనెల 12న శనివారంఉత్తరాంధ్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని కార్మికులతో కలిసి చింతపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన చిన్నయ్య పడాల్ ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై. విద్యుత్తు రంగంలో వివిధ విభాగాలలో తీసుకు వస్తున్న ప్రైవేట్ కరణం విధానాలకు వ్యతిరేకంగా ఈపీడీసీఎల్ పరిధిలో విశాఖపట్నంలో ఈ సదస్సు జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులో ట్రాన్స్కో జెన్కో డిస్కం పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులందరూ హాజరు కావాలన్నారు. రోజురోజుకు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. కానీ వేతనాలు మాత్రం పెరగడం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా పిఆర్సి ఇవ్వాలి కనీసం డి ఏ అయినా యాడ్ చేయాలి. ఇది కూడా సక్రమంగా అమలు చేయడం లేదు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన ఒకే పని చేసే కార్మికులకు నాలుగు రకాల తేడాలతో వేతనాలు తగ్గించి ఇస్తున్నారు. నిరుద్యోగ భూతాన్ని చూపించి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా కాంట్రాక్ట్ కార్మికుల్ని పని గంటలలో వేతనాలలో రెండింటిలో దోపిడీ చేస్తున్నది ఈ యాజమాన్యం ప్రభుత్వం. బిజెపి అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాన్ని మన రాష్ట్రంలో గతంలో వైయస్సార్ ప్రభుత్వం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా సంస్కరణలను వేగవంతం అమలు చేస్తూ ఆదాని అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు విద్యుత్ రంగాన్ని కట్టబెట్టాలని చూస్తున్నారు. అందులో భాగంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పిస్ రేట్ పేరుతో పెద్ద ఎత్తున నాన్ రెగ్యులర్ ఉద్యోగులతో సంస్థని నింపుతున్నారు. వీరికి కనీస వేతనం బేసిక్ పే ఏరియర్స్ గాని ఇవ్వడం లేదు. డ్యూటీలో ప్రమాదాలు జరిగితే నష్టపరిహారం వేతనంతో కూడిన పూర్తిగా పద్య వరకు వైద్యం చేయించడం లేదు. ప్రాణాలకు కుటుంబాలకు రక్షణ లేకుండా పోయింది. అందుకే విద్యుత్ రంగాన్ని ఆదాని అంబానీల వంటి కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల నుండి రక్షించుకోవడానికి. కాంట్రాక్ట్ వ్యవస్థను తెరలేపిన ప్రైవేట్ కరుణ విధానాలను తిప్పి కొట్టడానికి. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయించుకోవడానికి ఉద్యోగ కార్మికుల ఐక్యంగా కదరాలని పోరారు. ఈనెల 12వ తేదీన విశాఖపట్నం డాబా గార్డెన్ లో ఉన్న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని అన్నారు. డిమాండ్. ప్రైవేటీకరణ విధానాలు ఆపాలి. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి.పెరిగిన ధరలకు అనుగుణంగా న్యాయమైన పిఆర్సి ఇవ్వాలి. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్. మరియు నాన్ రెగ్యులర్ ఉద్యోగ కార్మికులందరికీ పిఆర్సి అమలు చేయాలి ఏరియర్స్ ఇవ్వాలి.కాంట్రాక్ట్ కార్మికులకు2022 నుండి పిఆర్సి బకాయి ఏరియర్స్ వెంటనే ఇవ్వాలి. షిఫ్ట్ ఆపరేటర్స్ మరియు వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న. వారికి ఒకే వేతనం అమలు చేయాలి. ప్రతి సబ్ స్టేషన్ లో వాచ్మెన్లను వాచ్ మాన్ నియమించాలి కొత్త పోస్టులో ఖాళీ అయిన పోస్టులలో ఇప్పటికే పని చేస్తున్న ఐదు సంవత్సరాలు సర్వీస్ దాటిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఖాళీలను భర్తీ చేయాలి. డ్యూటీలో ప్రమాదం జరిగిన వారందరికీ పూర్తి వైద్య సదుపాయాలు ఖర్చులు భరించాలి. కుటుంబాలను ఆదుకొని చర్యలు చేపట్టాలి. మీటర్ రీడర్స్ స్టోర్స్ లో పనిచేస్తున్న హమాలీలకు నెలసరి జీతాలు చెల్లించాలి సంస్థలు విలీనం చేయాలి అని%ష్ట్ర% అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికులురాజబాబు. ప్రసాద్. సత్యనారాయణ. శేఖర్ పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన మంత్రి సంధ్యారాణి







**కురుపాం /సాలూరు, ఏప్రిల్ -09 :** సాలూరు మండలం కరసవలసలోని కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ నిర్వహణ, ఆహారం, విద్యా ప్రమాణాలపై ఫిర్యాదులు అందడంతో మంత్రి పాఠశాలను సందర్శించి ఆహార పదార్థాలు, పరిసరాల పరిశుభ్రత, బాలికల భద్రత, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. మంత్రి పిల్లలతో మమేకమై పాఠశాల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా నిర్వహించాలని పాఠశాల ప్రత్యేకాధికారిని ఆమె ఆదేశించారు. విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఏ విద్యార్థికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని, జరిగితే ప్రత్యేక అధికారి బాధ్యత వహిస్తారని ఆమె తెలిపారు. విద్యా ప్రమాణాలు ప్రసిద్ధ సంస్థలకు తీసిపోని విధంగా ఉండాలి, విద్యార్థులు జాతీయ స్థాయి లేదా మరేదైన పరీక్షలో పోటీపడే దశలో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అన్నారు. ఏ విద్యార్థికి రక్తహీనత ఉండకూడదని ఆమె ఉద్ఘాటించారు. ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని గమనించాలని, ఎలాంటి అనారోగ్యం వచ్చినా అప్రమత్తంగా ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పిల్లలతో కలిసి నేలపై కూర్చుని సంధ్యారాణి భోజనం చేశారు.గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ వినతి...

**కురుపాం/ కొమరాడ , పెన్ పవర్, ఏప్రిల్- 09.** జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు కు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ కొమరాడ మండల ఎంపీడీవో ఎం. మల్లికార్జున్ కు సిఐటియు ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద నుండి ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిపల్లి వెంకటరమణ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో భరోసా వస్తుందనుకున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నిరాశ కలిగే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఎటువంటి భరోసా లేకపోవడం చాలా అన్యాయమని ఇలాంటి సందర్భంలో గత 20 ఏళ్లుగా గ్రామీణ పేదలకు ఎంతో సేవలు అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నేటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం అలాగే... అతితక్కువ వేతనముతో ఫీల్డ్ అసిస్టెంట్లు జీవనం సాగిస్తున్నారని, ఒకవైపు కనీస వేతనం లేక ఇంకోవైపు అధిక ధరలతో కుటుంబాన్ని పోషించుకోలేక అప్పులు పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని అలాగే రోజురోజుకు ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ల పై పని భారాన్ని మోపుతుందని రాత్రి పగలు అనకున్న కష్టపడి పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎటువంటి భద్రత లేదని! అలాగే ఇటీవల రాజకీయ వేధింపులు పెరిగాయని, రాజకీయ కారణాలతో ఎనిమిది మంది ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లాలో తొలగించారని ఇది చాలా అన్యాయమని ఎందుకంటే ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే అధికార పార్టీ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు పైన. కక్ష సాధింపు చర్యలు చేపట్టే పరిస్థితి కనిపిస్తుందని. అలాగే కొంతమంది అధికార పార్టీ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థని కించపరిచేలా మాట్లాడడంతో పాటు అధికారులు నిందించడం కూడా సరైనది కాదని కాబట్టి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అలాగే పని చేసే చోట మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఉపాధి కూలీలకి అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకి మధ్య తగాదా సృష్టించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఇదే కొనసాగితే భవిష్యత్తులో ఉపాధి పనులు జరిగే చోట తగాదా పడే పరిస్థితి కనిపిస్తుందని కాబట్టి పై సమస్యలన్నీ పరిష్కరించాలని లేనియెడల ఫీల్డ్ అసిస్టెంట్ లను ఐక్యం చేసి జిల్లావ్యాప్తంగా ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయుచున్నాము.. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కే. గురునాథ్ ,కే .గౌరీ శంకర్ , ఏ. రవణమ్మ , ఎల్లయ్య దాలినాయుడు, చంద్ర పాల్గొన్నారు.




## వాహన తనిక.నిర్వహిస్తున్న మోటారు ఇన్స్పెక్టర్ . వాసు.



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 9.** హుకుంపేట మండల కేంద్రంలో మోటార్ ఇన్స్పెక్టర్ వాసు వాహన తనికిలు నిర్వహించారు. లైసెన్సులు లేని డ్రైవర్లకు ఫైన్ విధించారు. అలాగే పత్రాలు సరిలేని వాహనాలను కు ఫైన్లు వేశారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు సరిచూసుకోవాలని ఖచ్చితమైన పత్రాలు లేనియెడల వాహనాలను నిలుపుదల చేస్తామని. వాహన యజమాని హెచ్చరించారు. అలాగే లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు మరొకసారి వారికి చిక్కితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో. మోటార్ ఇన్స్పెక్టర్.వాసు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అరకు నియోజకవర్గం వైసిపి పార్టీ. మండలం ఎగ్జిక్యూటివ్ నెంబర్ వండలి.నాగేశ్వరరావు



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 8.** అలు సీతారాముల జిల్లా అరకు నియోజకవర్గం లో.

వైసిపి పార్టీలో కష్టపడి పని చేస్తున్న చేస్తున్నటువంటి. కార్యకర్తలను. అరకు ఎమ్మెల్యే . రేగం మాత్యలింగం.

పలువురిని గుర్తించి. ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా. నియమించారు. హుకుంపేట మండలం గాను. వండలి నాగేశ్వరరావు ను నియమించారు. అని తెలియచేసారు. నాగేశ్వరరావును ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించడంతో హుకుంపేట మండల వైసీపీ శ్రేణులు. మరియు. కార్యకర్తలు. అతనిని అభినందించారు. వండల నాగేశ్వరరావు మాట్లాడుతూ. పార్టీ ఇచ్చినటువంటి గౌరవాన్ని నిలబెట్టుకుంటూ. కష్టపడి పార్టీలో పని చేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు.కృషి చేస్తానని . ఆయన తెలియజేశారు.

# పేపర్ వరకే పరిమితమైన జీ.వో.లు

- పేదవాడికి అందని జీ.వో.లు ఫలితం
- నేడు ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నా మని ఆర్భాటం
- పేదలు వేసుకున్న ఇళ్ళ కు పట్టా కాగితం ఎందు కు ఇవ్వడం లేదు
- 296, 388 జి.ఓ పట్టాలు రిజిస్ట్రేషన్స్ చేయాలి
- జిఓ నెం 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరుచేయాలి




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 9** :చినగదిలి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నాలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ ,మధురవాడ, ఆరిలోవ ప్రాంతాల్లో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని, జిఓ 30 ప్రకా రం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరు చేయాల ని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునా యుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో బు ధవారం విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాల యం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చిన పట్టా లకు రిజిస్ట్రే షన్కోసం వేలాదిమందితో ఆందోళ న చేపట్టింది. ఈ ధర్నాకు ముందు డ్వెరీఫాం జంక్షన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన చేపట్టిం ది. ఈ ధర్నాలో జగ్గునాయు డు పాల్గొని మాట్లా డుతూ గత 30 సంవత్సరా లుగా ప్రభుత్వభూముల్లోనూ,పోరంబోకు స్థలాల్లోనూ, కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ రేకులు షెడ్, శ్లా బులు వేసుకొని జీవిస్తున్నావారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్తో కూడిన పట్టా మంజూరు చేయా లని డిమాండ్ చేసారు. వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబా తలదాచుకోవడా నికి ప్రభుత్వ సొంతంటి కళ ఎలాగూ నెరవేర్చలే కపోతున్నదని, కనీసం పేదలు వేసుకున్న ఇళ్ళ కు పట్టా కాగితం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. నేడు ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నా మని ఆర్భాటం, జివోలు తప్ప వాటిని పేదవా డికి అమలు చేయడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 2015 ఆగష్టులో జిఓ నెం 296 ప్రకారం కొంతమందికి పట్టాలు జారీచేయగా మరికొంతమందికి 2017 సెప్టెంబరులో 100 చ.గ.లు లోపు ఉన్నవారికి ఉచిత పట్టా, 100 చ.గ.దాటేవారికి మార్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు అయిపోతున్నా యని ప్రజల్ని నమ్మించి మోసగించడంతో వైసి పిని ఓడిరచి నేడు టిడిపి కూటమికి పట్టంకట్టా రు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల ని కోరారు. పట్టా రిజిస్ట్రేషన్ అయితే పట్టాదారు ని తదనంతరం పిల్లల పేరుకు మారడంతో పాటు వారి కుటుంబ అవసరాలకోసం బ్యాంకు లో తనఖాపట్టి లోన్లు తీసుకోవడానికి, ఆడపి ల్లలు పసుపుకుంకుమల క్రింద ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. కనుక తక్షణమే పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, పట్టాలు లేనివారికి పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు,సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ గెడ్డలు, కాలువలు, వివాదపు స్థలాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వం పట్టాలు ఇవ్వనిరాకరిస్తోందన్నారు. కానీ విశాఖలో భూకబ్జాదారుల కు, రాజకీయ అండదండలున్నవారికి ఎటువం టి ఆటంకాలు లేకుండా పట్టాలు ఇవ్వడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్ కూడా చేయడానికి సహకరించడం దురదృష్టకరమన్నారు. పేదలు, బలహీనవర్గాల ప్రజలకు కూడా ఆటంకాలను తొలగించి ప్రతి ఇంటి యజమానికి శాశ్వత పట్టా మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో అన్ని కాలనీల నుండి ప్రజలను కదిలించి ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జోన్ కమిటీ సభ్యులు డి.అప్పలరాజు, వి.నరేంద్రకుమార్, బి.భారతి, డి.కొండమ్మ, డి.నాగరాజు, పి.శంకరరావు, పి. వెంకటరావు, కె.కుమారి, కాంత, సుజాత, మణి, పుష్ప, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుల బకాయిలన్నీ చెల్లించాలి, క్రషింగ్ ను కొనసాగించాలి

ఫ్యాక్టరీ వద్ద రైతులు ఆందోళన



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 9:** గోవాడ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ను కొనసాగించాలని, రైతుల బకాయి పేమెంట్లు వెంటనే పూర్తిస్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు గోవాడ ఫ్యాక్టరీ వద్ద సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు నిరసన చేయడం జరిగింది. ఈ నిరసనను ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ జనవరి 20వ తేదీన క్రషింగ్ ప్రారంభించినా, నేటి వరకు అనేక అవాంతరాలతో ఈసురోమని ఫ్యాక్టరీ నడిచింది అని అన్నారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన చెరుకును ఫ్యాక్టరీకి తీసుకురావటం, అనేక అవాంతరాలతో రోజుల తరబడి ఫ్యాక్టరీ ఆగిపోయిన అక్కడే పడిగాపులుపడాల్సిన పరిస్థితిని దాపురించిందన్నారు. ఈ సమస్యలపై రైతు సంఘాలు, సిఐటియు ఆధ్వర్యంలో గత నెల 21వ తేదీన మహా ధర్నా నిర్వహించడంతో క్రషింగ్ కు ఇటువంటి అవాంత్రాలు లేకుండా నిర్వహిస్తామని, ఇప్పటి వరకు చెరుకు తోలిన రైతులకు పేమెంట్లను చేస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం హామీ ఇచ్చిందని అన్నారు. కానీ రైతులు ఈ ఏడాది ఇప్పటి వరకు తోలిన చెరుకుకు సుమారు 36 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉండగా కేవలం ఐదు కోట్ల రూపాయలను బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు. ఇప్పటివరకు బకాయి ఉన్న మొత్తం పేమెంట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వి. నాయుడు మాట్లాడుతూ ఇప్పటికీ పొలాల్లో చెరుకు పంట పండించి ఫ్యాక్టరీ తీసుకురావడానికి అనేక గ్రామాల్లో చెరుకు ఉందని ఆ చెరుకు పూర్తయ్యే వరకు క్రషింగ్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణ, రాజు, శ్రీను, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# 11 మంది సభ్యులతో గ్రామ స్థాయి బాలల రక్షణ సంక్షేమ కమిటీ



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 9:**జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమా శాకవారి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన మహిళా కార్య దర్శి కన్వీనర్ గా గ్రామ స్థాయిలో 11 మంది సభ్యులుతో బాలల రక్షణ మరియు సంక్షేమ కమిటీని చోడవరం మండలం రాయపు రాజుపేట గ్రామ పంచాయితీలో కమిటీ ఎర్పాటు చేయటం జరిగింది. దీనిలో జిల్లా బాలల క్షేత్రస్థాయి కార్యకర్త యొక్క విధులు బాధ్యతలు వారికీ తెలియచేసారు.జిల్లా బాలల సంరక్షణ విధానం ద్వారా వచ్చే స్పాన్సర్ షిప్ పథకం గురించి మరియూ బాల్య వివాహల నీరోదక చట్టం, బాల కార్మికులు, బాలికుల పై వేధింపులు,దత్తత కోసం కూడా పూర్తి అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేడా రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్,సెక్రటరీ మోహన్ రావు గారు,వీఆర్వో గారు,ఎఎన్ఎం, స్కూల్ టీచర్, అంగన్వాడీ టీచర్, మహిళా పోలీస్,గ్రామ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఏప్రిల్ 11న.హుకుంపేట శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ తల్లి. పందిరి రాట.

- గ్రామ ప్రజలు ఉద్యోగులు వర్తకులు యువకులు మహిళలకు. పిలుపునిచ్చిన సర్పంచ్.



హుకుంపేట పెన్ పవర్ మార్చి 9.అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం లో గల కొలువై ఉన్నటువంటి గిరిజన ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ మోదకొం డమ్మ. తల్లి.అమ్మవారి జాతర మహోత్సవం. సందర్భంగా. పందిరి రాట వేయుటకు. గాను. తేదీ 11బి04బి2025 అనగా శుక్రవారం ఉదయం 10:30 గంటలకు హుకుంపేట గ్రామంలో ఉన్న శతకం పట్టు వద్ద జరుగుతుంది. కనుక గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు,మరియు. వర్తక సంఘ పెద్దలు, యూత్ కుర్రోళ్ళు ప్రాముఖ్యంగా. మహిళ లు అందరూ.ఈ కార్యక్రమానికి విచ్చేయాల్సిందిగా స్థానిక సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ మీడియా ద్వారా

# చింతపల్లి మండల సర్వసభ సమావేశం

- ఈనెల 11వ తేదీ
- ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 9:-** చింతపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరిగినది ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు తెలిపారు ఎంపీపీ కోరాబు అనూష దేవి అధ్యక్షతన జరుగును ఈ సర్వసభ సమావేశానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అరకు ఎంపీ తానుజారాణి హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు

# విద్యతోనే అపారమైన ఉపాధి అవకాశాలు





- ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చే విధంగా ముందుకు సాగాలి
- దుమ్మురేపిన ఏ.యు తెలుగు విభాగం విద్యార్థు లు
- ఆటపాటలతో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కు వీడ్కోలు

**ఎ.యు.పెన్ పవర్, .ఏప్రిల్ 9** :ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు విభాగం విద్యా ర్థులు ఆట పాటలతో దుమ్మురేపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సందడిగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అనేక సినీ, జానపద గేయాలకు లయ బద్ధంగా స్టెప్ లు వేశారు.వీరి సందడి తో విభాగం మొత్తం మారు మోగింది.. తొలుత తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన వీడ్కోలు సభ ప్రారంభం కాగా ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యతోనే అపారమైన ఉన్నత ఉపాధి అవకాశాలు లభిస్తా యని కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చే విధంగా ముందుకు సాగా లన్నారు. ఒకవైపు ఉపాధి అవకాశాలు అందిపు చ్చుకునే మరో వైపు ఉన్నత విద్యాభ్యాసం కూ డా కొనసాగించవచ్చు నన్నారు. ఆంధ్ర యూనివ ర్సిటీలో ప్రస్తుతం ఆర్ట్స్ విభాగం కోర్సులు అన్నీ కూడా సంతృప్తికరంగా సాగుతున్నట్లు చెప్పారు. గతంలో ఉన్న సమస్యలను అధిగమించి ఇప్పు డు విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పి స్తున్నామన్నారు.ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. తెలు గు విభాగంలో క్రమం తప్పకుండా అన్ని పా ఠ్యాంశాలు బోధిస్తున్నామన్నారు. ఈ సందర్భం గా ఆటల పోటీలు విజేతలకు అతిథులు చేతు ల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ విభాగం నుంచి బదిలీపై వెళ్లిన డాక్టర్ బూసి వెంకటస్వామిని ఆచార్యులంతా ఘనంగా సత్కరించారు.కార్యక్రమం అనంతరం విద్యా ర్థులు అక్కడే చాలా సేపు గడిపి తమ గత స్మృతులు నెమరువేసుకున్నారు.,అనంతరం భారము గా అక్కడ నుంచి కదిలారు.. ఆచార్య లు గజ్జ యోహాన్ బాబు, వెలమల సిమ్మన్న, యోగి వెంకటేశ్వర్లు, కట్టె పోగు రత్న శేఖర్, ఈ శ్వరమ్మ, పెండ్యాల లావణ్య, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి,పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.అనేక మంది విద్యార్థులు సందడి చేసారు..

# శ్రీ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ :-



ఈనెల 24 25 26 27 తేదీల్లో జాతర ఉత్సవాలు

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 9**:చింతపల్లిముత్యాలమ్మ తీర్థ మహోత్సవాల ఈనెల 24 నుండి ప్రారంభం అవుతున్న జాతర కోసం గోడప్రతులను ముత్యాలమ్మగుడిఆవరణలోఆవిష్కరించినారు, ఎంపీపీ అనూష దేవి జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య పాల్గొన్నారు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు కమిటీ సభ్యులు, మోటార్ యూనియన్ సభ్యులు మరియు అనివర్గాల కార్మికులు పాల్గొన్నారు

# కుర్చీ ఆట ఆపాలి...!.



: వైసిపి, కూటమి పాలకులు పురపాలన పై దృష్టి సారించాలి
: మున్సిపాలిటీ అవకతవకలపై పేపర్లలో వస్తున్న కథనాలపై స్పందించాలి..
: ఇళ్ల నిర్మాణాల అప్రూవల్ వెంట వెంటనే ఇవ్వాలి..
: అవినీతి లేని పురపాలన అందించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ -09.** పార్వతీపురం మున్సిపాలిటీలో గత కొద్ది రోజులుగా వైసిపి, కూటమి పాలకులు ఆడుతున్న కుర్చీ ఆట ఆపి పురపాలని పై దృష్టి సారించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, నియోజకవర్గ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, జిల్లా నాయకులు కోల కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపల్ చైర్ పర్సన్ కుర్చీ కోసం వైసిపి, కూటమి నాయకులు గత కొద్ది రోజులుగా కుర్చీ ఆట ఆడుతున్నారన్నారు. కుర్చీ ఆటలో పడి మున్సిపల్ పరిపాలనపై దృష్టి సారించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అవకతకులపై దిన పత్రికలు కోడై కూస్తున్నాయన్నారు. ఇప్పుడైతే పాలకులు ఏమరపాటుగా ఉండి పాలనపై దృష్టి సారించలేదో... అదే అదునుగా అధికారులు తమ ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపద్యంలో మున్సిపాలిటీ అవినీతిమయమైందని దినపత్రికలు ఘోషిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగానే ఆశీలు పాటలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, నిబంధనలు పాటించలేదని దినపత్రికలో వచ్చిన వార్తపై వైసీపీ, కూటమి పాలకులు స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. వీరి కుర్చీ కుమ్ములాటలో అధికారులు తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగానే మండు వేసవిలో తాగునీటి సరఫరా లేకపోవడం, పారిశుధ్య మెరుగుదల కనిపించకపోవడం, కాలువల్లో మురుగు తీత లేకపోవడం, దోమల నివారణ కనిపించకపోవడం తదితర సమస్యలు మున్సిపాలిటీ వేధిస్తున్నాయన్నారు. వైసిపి, కూటమి పాలకులు ఆడుతున్న కుర్చీ ఆటలో భాగంగా ఒకరి బలహీనతలు మరొకరు బయటపెట్టి ప్రజల వద్ద చులకన అవుతున్నారన్నారు. వారికి చిత్తశుద్ధి ఉంటే ఇరు వర్గాల వారు ఎదుటి వారిపై చేసిన ఆరోపణలు నిజం కాదంటూ ప్రజల వద్ద రుజువు చేయాలన్నారు. ఒకరిపై చేసిన ఆరోపణలు సైతం రుజువులతో ప్రజల వద్ద నిరూపించాలన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన కౌన్సిలర్లు వారి వారి వార్డుల్లో పాలనపై దృష్టి సారించాలన్నారు. వేసవి ఇళ్ల నిర్మాణాలకు అనుకూలమంటూ, పలువురు ప్రజలు ఇళ్ల నిర్మాణాల కోసం ప్లాన్ అప్రూవల్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ నెలల కొలది కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం ఉండటం లేదని బాధితులు వాపోతున్నారన్నారు. మున్సిపాలిటీలో అవినీతి అధికమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. వైసిపి, కూటమి పాలకులు, మున్సిపల్ అధికారుల యవ్వారం ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా గుణపాఠం చెబుతారన్నారు. ప్రజలు ఛీ కొట్టక ముందే కుర్చీ ఆట ఆపి, పురపాలనపై దృష్టి సారించాలని హితువు పలికారు.

## గంజాయి సాగు నిర్మూలన ప్రత్యామ్నాయ పంటల అవగాహన

- వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 9**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లకవరపేట పంచాయతీ ఎర్ర చెరువులు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి టి. మధుసూదన్ రావు గంజాయి సాగు నిర్మూలన మరియు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. గంజాయి సాగును నిర్మూలించాలని, గంజాయి సాగు చేయటం వలన రైతులు యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గంజాయి సాగును నిర్మూలించాలని అన్నారు. దానికి ప్రత్యమ్యాయంగా రైతులు, వాణిజ్య పంటలను వేసుకోవాలని సూచించారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్.





**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 09 పెన్ పవర్.** ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజాదర్బార్ కు మంచి స్పందన కనిపించింది. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి వినతి పత్రాలను సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె ఈ సందర్భంగా అన్నారు.

## పౌష్టికాహారం పై అవగాహన తప్పని సరి...




**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -09,**అంగన్వాడి కేంద్రాలకు వచ్చినటువంటి గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల అంగన్వాడి కార్యకర్త పి. సరోజ ఆధ్వర్యంలో జరిగినటువంటి పోషణ పక్వాడ్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 22వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించాలని అందులో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులను అధికారులు కలుపుకొని వెళ్లి గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్నటువంటి సేవలు పై అవగాహన కల్పించి తల్లి బిడ్డ గర్భిణీలు పౌష్టికంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసోసిటేటు సిహెచ్ చక్రధర్, మండల కేంద్రంలో గల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రింతాడ సచివాలయంలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 9:** వేసవిని దృష్టిలో పెట్టుకొని సచివాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి రింతాడా సచివాలయ కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికంగా ద్రవపదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడపల సోమేష్ కుమార్,పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉష, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోష్న, మహిళా పోలీసు శాంతి, మాజీ వార్డు సభ్యులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పాలన భేష్







**పవర్ ,ఏప్రిల్ 09**
వై సి పి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ఇచ్చిన షాక్ ట్రీట్మెంట్ నుంచి ఇంకా కనువిప్పు కలిగించుకోలేదని , భాషను ,తీరు మార్చుకోకపోతే వైకాపాను రాజకీయ సమాధి చేస్తారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ,స్థానిక యం యల్ ఏ పల్లా అల్టి మేటం ఇచ్చారు . అధి కారంలో ఉన్నన్నాళ్ళు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు కుతంత్రాలు అరాచకాలు. అవినీతి . మరియు కక్ష సాదింపు చర్యలకు పాల్పడి ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు పోలీసులకి నీతులు చెబుతున్నాడని జగన్ పరిస్థితిని చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. 72వ వార్డు శ్రీనగర్ అఫీషియల్ కాలనీ వద్ద కేడర్ విత్ లీడర్, కార్యకర్తలతో నాయకుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వార్డ్ కార్యకర్తలతో అల్పాహారం సేకరించి వారితో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయకత్వంలో మోడీ గారి సహకారంతో పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రెండు దశాబ్దాలుగా కూటమీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తుంది అని అన్నారు . రాష్ట్ర ప్రజలు ప్రశాంతమైన వాతావరణం ని కోరుకుంటారని , అభివృద్ధికి మరియు సంక్షేమ ఆశిస్తారని అన్నారు ప్రజల ఆశలు వమ్ము చేయకుండా కుటమి ప్రభుత్వం పాలన చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్. 67వ డించార్జ్ అక్కిన లక్ష్మణరావు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిని విజయకుమార్. 72వ టిడిపి నాయకులు సాలాపు రామారావు. బీసీ నాయకులు దొడ్డి సత్య రావు ఐటీడీపీ నాయకురాలు ఉషారాణి మాధవ్ .మురళి తదితరులు పాల్గొన్నారూ..

## ఫీజు కట్టలేదని పరీక్షకు అనుమతించని ప్రిన్సిపాల్



- 40 విద్యార్థులు పరీక్షలకు దూరం.
- పరీక్షలకు అనుమతించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించిన మండల విద్యాశాఖ అధికారి.
- పరీక్షలు రాయిస్తానని ఒప్పుకున్న నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 09.**మండలంలో గల నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫీజులు కట్టలేదని 40 మంది విద్యార్థులను పరీక్షలకు అనుమతించక పోవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ పై మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షిక పరీక్షలకు పిల్లలను అనుమతించలేదని సమాచారం తెలుసుకుని హుటా హుటిన తమ శాఖ సిబ్బందితో విచారణ నిమిత్తం పాఠశాలలో చేరుకున్నారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు పరీక్షలు రాయటానికి ఎందుకు అనుమతించలేదో వివరణ కోరారు. ప్రిన్సిపాల్ స్పందించి పిల్లలు ఫీజులు కట్టనందుకు పరీక్షలకు అనుమతించ లేదని వివరణ ఇవ్వగా ఎంఈఓ స్పందించి పిల్లలకు పరీక్షలకు అనుమతించక పోవడం తీవ్రమైన పరిణామమని, పరీక్షలు రాయించకపోతే చర్యలు తప్పవని, పరీక్షలు రాయని 40 మంది విద్యార్థులకు గురువారం మరల ఎగ్జామ్స్ పెట్టాలని ప్రిన్సిపాల్ విజయ దశన్ కు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో 40మంది పరీక్షలు రాయని విద్యార్థులకు యదావిధిగా పరీక్షలు రాయిస్తానని ప్రిన్సిపాల్ సమాధానం చెప్పారు. అకారణంగా విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే ఉపేక్షించేది లేదని మండల విద్య శాఖ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. పరీక్షలకు అనుమతించని విద్యార్థుల తల్లిదండ్రులు జరిగిన సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఎమ్ అనిల్ కుమార్, కిముడు హరి, బి భాస్కరరావు, సురేష్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానం లో పేరుకుపోయిన చెత్తాచెదారం జెసిబి సాయంతో తొలగింపు...



**ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి: బోండా**

**గాజువాక : పెన్ పవర్ ,ఏప్రిల్ 09**
మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డ్ పరిధి స్మశాన వాటికలో ఎప్పటినుంచో పేరుకుపోయిన చెత్తను జెసిబి సహాయంతో తరలించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం జగన్ ,ఏ ఏం హెచ్ వో కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ప్రజలు స్మశానం లో కననం చేయడానికి వొచ్చినప్పుడు చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురుతున్నారని ప్రజలు ఇబ్బంది పడకుండా జేసీబీ సహాయంతో చెత్తను తరలించడం జరుగుతుందని బోండా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు దాలయ్య, పివిఎన్ మూర్తి, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, రవి, రాము, రాము, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయం సిబ్బంది నీలిమ, లలిత కుమారి, సంధ్య, మూర్తి, సూపర్వైజర్ శ్రీను, వార్డు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## ప్రవల్లిక యానిమల్ వెల్ఫేర్ సోసైటీ ప్రథమ వర్షకోత్సవం



**గాజువాక: పెన్ పవర్ ,ఏప్రిల్ 09** మూగ జీవాల సంరక్షణ ప్రధాన ధ్యాయం గా తమ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ గత సంత్సరం గా పని చేస్తుందని సొసైటీ ఫౌండర్ పొదిలపు ధరణి తెలిపారు. సోసైటీ ప్రథమ వర్షకోత్సవం సందర్భంగా రాష్ట్ర టీడీపీఅధ్యక్షుడు , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గోడ పత్రిక ను ఆవిష్కరించారు . సొసైటీ సేవలను అభినందించారు. వీధి జీవాలకు, కుక్కలు, ఆవులు, పిల్లులు, పక్షులు అన్నింటిని ఆహారం, నీరు, వైద్యం తన శక్తి కొలది చేయడం ప్రసంశించారు . యువత పలు సేవలకు ముందుకు రావాలని కోరారు. ఫౌండర్ ధరణి మాట్లాడుతూ ఈ వేసవి లో అన్ని జీవాలకు నీటిని అందిస్తున్నట్టు , సుమారు మూడు వేల మట్టి చిప్పలను ఎక్కడి కక్కడ పెట్టి నీటిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సేవా లో తన స్నేహితులు అన్నివిధాలు గా సహకారం అందిస్తున్నారాన్ని అన్నారు. జీవాలకు వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. తన శక్తి మేర చేస్తున్నట్లు తెలి పారు. దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సేవలు విస్తరిష్టమని చెప్పారు. ఈ కార్యక్రమం లో టీడీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయా కర్త శ్రీనివాస్, టీడీపీ నాయకులు , వాసు, సోమునాయుడు, సోసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మాల శ్రీను జన్మదిన వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 09 :**జి వి యం సి 64వ వార్డు లో ధర్మాల శ్రీను స్వగ్రాహ%శీ%లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిధులుగా గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొన్నారు ముందుగా కేక్ కటింగ్ చేయించి దేవన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మాల శ్రీను 64వ వార్డులో ప్రజలకు ఎన్నో సేవలు అందించి ప్రజలు అందుబాటులో ఉంటూ ఏ ఒక్కరికి ఏ అవసరం వచ్చినా ముందు ఉంటూ ప్రజలకు చేతోడు వాతోడుగా ఉంటూ ప్రజలందరూ అవసరాలు తీరుస్తూ ఉండ డం నాకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు వంశి రెడ్డి మాట్లాడుతూ ధర్మాల శ్రీను 64వ వార్డు ప్రజలు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు చేస్తూ ప్రజలు మన్నా నలు పొందుతూ ప్రజల అవసరాలు తీరుస్తూ ధర్మాల శ్రీను మనసున్న మహారాజు అనిపించుకుంటూ ప్రజల అందుబాటులో ఉండ డం నాకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మారుడి పూడి పరదేశి. రోజా రాణి. పల్లాచిన్నతల్లి. మహేష్ రెడ్డి. కాకినాడ పెంటారావు. ములకలపల్లి వెంకటేష్. శ్రీను. పాల్గొన్నారు

## ప్రజలకు జవాబుదారీగా పట్టణ అభివృద్ధి

-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 9) :**స్పీకర్ అయ్యన్నపాత్రుడును అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలకు జవాబుదారీగా పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేసినట్టు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఆయనతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి 24వ వార్డు అయ్యన్నపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా విజయ్ రూ. 45 లక్షల వ్యయంతో వార్డులో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం మున్సిపాలిటీకి కేవలం 8 నెలల వ్యవధిలో రూ. 20 కోట్లతో పలు అభివృద్ధి పనులు మంజూరు చేయించారన్నారు. వీటిని వీలైనంత తొందర్లో పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం నీటి పారుదలశాఖ కాలువతో పాటు తాగునీరు నుంచి ఫ్లోరైడ్ సమస్య ఉన్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. వీటికి సంబంధించి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుతో పాటు నీటిపారుదలశాఖ కాలువ పనులను సైతం వీలైనంత తొందర్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా అయ్యన్నపాలెం స్మశానం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ. 10 లక్షల నిధులు కేటాయించారన్నారు. దీంతో పాటు ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో కొంతమంది నిరుద్యోగ యువత నుంచి లక్షల డబ్బులు కాజేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇది ఎంత మాత్రం సరైన మార్గం కాదని, ఏ ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగంలో నియమించే అవకాశం లేదన్నారు. ఇలాంటి వ్యక్తుల నుంచి మోసపోకుండా యువత సరైన మార్గంలో నడిచి, స్వంతంగా నిలబడే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి గోడౌన్ ను పరిశీలించిన తహసీల్దార్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 9:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల జిసిసి ఎంఎల్ఎస్ పాయింటు యొక్క గోడౌన్ ను జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు మండల తహసిల్దార్ టి రామకృష్ణ తనిఖీ చేశారు. ప్రతి నెల నిత్యవసర సరుకులను సకాలంలో డిఆర్ డిపోలకు చేరవేయాలని లేనిచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోడౌన్ ఇంచార్జ వీరభద్రం కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి వీఆర్వో లింగాలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ మహిళా కళాశాల అభివృద్ధి కొరకు

హెచ్.పి.సి. ఎల్. రూ.50 లక్షల విరాళం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 09** : విశాఖపట్నం మహిళా కళాశాల అభివృద్ధి నిమిత్తం కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద హెచ్.పి.సి.ఎల్. రూ.50 లక్షల విరాళం అందిం చింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆ సంస్థ సీజిఎం జి. కిరణ్ కుమార్, విశాఖ రిఫైనరీ ఈడి ఆర్. రామకృష్ణన్, సీపిజెడ్వో ప్రీ శ్రీనివాస రావు జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన ఛాంబర్లో కలిసి చెక్కును అందజేశారు. విశాఖపట్నం మహిళా కళాశాలలో టాయిలెట్ బ్లాక్ ఆధునికీకరణ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఉపయోగించాలని కళాశాల అధికారులకు కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో మహిళా కళాశాల ప్రిన్సిపల్ మం జుల, సీపీఓ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దారకొండ దుప్పుల వాడ పంచాయతీల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ మరియు దుప్పుల వాడ పంచాయతీల సమస్యలు పరిష్కరించాలని పాడేరు టిడిపి ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరికి దారకొండ మరియు దుప్పుల వాడ పంచాయతీల కూటమి నాయకులు వినతి పత్రం సమర్పించారు. నారమామిడిదొంది, ధర్మాపురం, నిమ్మ చెట్టు, వర్తండపాడు, గంగవరం బ్రిడ్జి అగ్రహారం బ్రిడ్జి మరియు రోడ్లను నిర్మించాలని, రెండు పంచాయతీలలో గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరారు. అందుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతురాజు, గోవిందరాజు, శోభ జగన్, బై శెట్టి సుందర్రావు, శెట్టి రాంబాబు, కిలో ధర్మారావు, వాసు,ఆనంద్,బలరాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రోగుల తో మాటామంతీ

కేజీహెచ్ ను ఆకస్మికంగా తనిఖీ,ఓపీ సేవలపై, సిబ్బంది సహకారంపై ఆరా.చేసిన కలెక్టర్






**విశాఖ దక్షిణం పెన్ పవర్, ఏప్రిల్ 09** :జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కింగ్ జార్జి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఉదయం తన కార్యాలయానికి వచ్చే క్రమంలో ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఓపీ కౌంటర్ల ద్వారా అందుతున్న సేవలను పరిశీలించారు. హెల్ప్ డెస్కు పనితీరు, కౌంటర్ల వద్ద సదుపాయాల స్థితిగతులను గమనించా రు. అభ యాప్ ద్వారా ఓపీ టికెట్ తీసుకునే విధానం, రోగులకు వైద్యులు, సిబ్బంది నుంచి అందుతున్న సహకారంపై ఆరా తీశారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన పలువురు రోగులతో కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఓపీ తీసుకునేందుకు ఎంత సేపు నిరీక్షిస్తున్నారు.. హెల్ప్ డెస్కులో ఉన్నవారు పూర్తి సహకారం అందిస్తున్నారా లేదా అనే అంశాలపై రోగులతో మాట్లాడారు. సిబ్బంది వ్యవహార శైలి, సదుపా యాలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నా రు. తనిఖీ సమయంలో ఆయన వెంట కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఆర్.ఎం. వో. డా. మెహర్ కుమార్ ఉన్నారు. రోగులకు అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ కు వివ రించారు.

# జిఓ నెం 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరుచేయాలి

## ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నాలో:సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గనాయుడు






**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 9:** మధురవాడ, ఆరిలోవ ప్రాంతాల్లో లక్షలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని,జిఓ 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గనాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద కొత్త పట్టాలు,గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్కోసం వేలాదిమందితో ఆందోళన చేపట్టింది.ఈ ధర్నాకు ముందు డ్కెరీఫాం జంక్షన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన చేపట్టింది. ఈ ధర్నాలో జగ్గనాయుడు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లోనూ,పోరంబోకు స్థలాల్లోనూ,కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ రేకులు షెడ్,శ్లాబులు వేసుకొని జీవిస్తున్నావారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్తో కూడిన పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు.ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబా తలదాచుకోవడానికి ప్రభుత్వ సొంతంటి కళ ఎలాగూ నెరవేర్చలేకపోతున్నదని, కనీసం పేదలు వేసుకున్న ఇళ్ళకు పట్టా కాగితంఎందుకు ఇవ్వడం లేదన్నారు.నేడు ప్రభుత్వం ఇళ్ళు,ఇళ్ళపట్టాలు ఇస్తున్నామని ఆర్భాటం, జివోలు తప్ప వాటిని పేదవాడికి అమలు చేయడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 2015 ఆగష్టులో జిఓ నెం 296 ప్రకారం కొంతమందికి పట్టాలు జారీచేయగా మరికొంతమందికి 2017 సెప్టెంబరులో 100 చ.గ.లు లోపు ఉన్నవారికి ఉచిత పట్టా, 100 చ.గ.దాటేవారికి మార్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదు.తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి మోసగించడంతో వైసిపిని ఓడిరచి నేడు టిడిపి కూటమికి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. పట్టా రిజిస్ట్రేషన్ అయితే పట్టాదారుని తదనంతరం పిల్లల పేరుకు మారడంతో పాటు వారి కుటుంబ అవసరాలకోసం బ్యాంకులో తనఖాపట్టి లోన్లు తీసుకోవడానికి, ఆడపిల్లలు పసుపుకుంకుమల క్రింద ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. కనుక తక్షణమే పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, పట్టాలు లేనివారికి పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.

సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుమార్ మాట్లాడుతూ గెడ్డలు, కాలువలు,వివాదపు స్థలాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వం పట్టాలు ఇవ్వనిరాకరిస్తోందన్నారు. కానీ విశాఖలో భూ కబ్జాదారులకు,రాజకీయ అండదండలున్నవారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పట్టాలు ఇవ్వడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్ కూడాచేయడానికి సహకరించడం దురదృష్టకరమన్నారు. పేదలు, బలహీనవర్గాల ప్రజలకు కూడా ఆటంకాలను తొలగించి ప్రతి ఇంటి యజమానికి శాశ్వత పట్టా మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో అన్ని కాలనీల నుండి ప్రజలను కదిలించి ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జోన్ కమిటీ సభ్యులు డి.అప్పలరాజు, వి.నరేంద్రకుమార్,బి.భారతి, డి.కొండమ్మ,డి.నాగరాజు, పి.శంకరరావు పి.వెంకటరావు, కె.కుమారి,కాంత,సుజాత, మణి,పుష్ప,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హెూంమంత్రిగా అనిత విఫలం

- కూటమి పాలనలో పోలీస్ వ్యవస్థ గాడి తప్పిం ది
- రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతలు
- టీడీపీ తొత్తులుగా మారిన పోలీసులకే హెచ్చరిక
- చంద్రబాబుకి వాచ్‌మెన్‌లుగా వ్యవహరిస్తున్న పోలీసులను
- ఉద్దేశించి వైయస్ జగన్ హెచ్చరికగా మాట్లాడా రు
- రాజకీయ విమర్శలకే పరిమితమైన హెూంమంత్రి
- పోలీస్ వ్యవస్థను రాజకీయ సంస్థగా దిగజార్చా రు
- ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్య క్షురాలు వరుదు కళ్యాణి ఫైర్
- వైయస్సార్సీపీ విశాఖపట్నం సిటీ కార్యాల యం లో మీడియాతో మాట్లాడిన వరుదు కళ్యాణి
- పోలీస్ అధికారులపైనే కూటమి కక్షసాధింపులు
- ప్రతిపక్షంపై వేధింపులకు పావుగా పనిచేస్తున్న కొందరు పోలీసులు
- మొత్తం పోలీస్ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నారు
- ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహం

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 9** :రాష్ట్ర హెూంశాఖా మంత్రిగా అనిత విఫలమ య్యారని ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. విశాఖపట్నంలోని వైయస్ఆర్ సీపీ నగర కార్యాలయంలో మీడియాతో మా ట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరు వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణిం చాయని, మహిళలపై అఘాయిత్యాలు, ప్రతీకా ర హత్యలు, దాడులతో అట్టుడుకుతుంటే హెూం మంత్రి మాత్రం రాజకీయ విమర్శలతో కాలం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రా ష్ట్రంలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చే సి, తెలుగుదేశం పార్టీ రాజకీయ సంస్థగా దిగజా ర్చారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఎమన్నారం టే.రాష్ట్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న హెూంమంత్రి అనిత తన బాధ్యతలను పక్కనపెట్టి ఎంతసే పటికీ పదవిని ఎంజాయ్ చేయడానికి, మాజీ సీఎం వైయస్ జగన్ని విమర్శించడానికే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రోజుకి 72 మంది మహిళల మీద అత్యాచారాలు, దాడులు జరుగుతుంటే అరిక ట్టలేకపోతున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయ స్ జగన్‌ను విమర్శించడానికి మాత్రం ఎప్పుడూ ముందుంటారు. వైయస్ జగన్ కేవలం పులివెం దుల ఎమ్మెల్యే అంటూ కించపరిచేలా అనిత మాట్లాడుతున్నారని, ఆయన ఒక మాజీ ము ఖ్యమంత్రిగా, జనంలో అత్యంత ఆదరణ కలి గిన నాయకుడుగా కొనసాగుతున్నారనే విష యాన్ని గుర్తుంచుకోవాలి. ఒక మండలస్థాయి సబ్ ఇన్స్పెక్టర్ మాజీ ముఖ్యమంత్రి గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందంటే, ఏ రకంగా పోలీస్ వ్యవస్థను రాజకీ య ప్రయోజనాల కోసం సాధనంగా మార్చారో అర్థం చేసుకోవాలి. వైయస్ జగన్ పర్యటనలో భద్రత వైఫల్యం,వైయస్సార్సీపీ అధికారంలోకి ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ నాయకులు చంద్రబా బు, లోకేష్, పవన్ కళ్యాణ్‌కి పటిష్టమైన భద్రత కల్పించడం జరిగింది. కాబట్టే ఆనాడు వారి భద్రతపై ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో వైయస్ జగన్ పర్యటన ల్లో అడుగడుగునా భద్రతా వైఫల్యం కనిపిస్తోం ది. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేం దుకు ఎదురుదాడి చేస్తోంది. వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లె పర్యటనకు వెళితే 1100 మందితో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశామని, 200 మందిని హెలిప్యాడ్ దగ్గర మోహరించామని ప్రభుత్వం చెబుతోంది. నిన్నటి పర్యటనలో ఎక్కడా ఆయనకు పోలీస్ రక్షణ కనిపించలేదు. జగన్ ని కలవడానికి వచ్చే కార్యకర్తలను, అభి మానులను ఆపడానికి పోలీసులను మోహరిం చారే కానీ, ఆయనకు రక్షణ కల్పించడానికి మా త్రం పోలీసులను ఏర్పాటు చేయలేదు. హెలికా ప్టర్ విండ్ షీల్డ్ పాడైపోయిన విషయం తెలిసీ ఆ హెలిక్యాప్టర్‌లో జగన్ వెళ్లకపోవడాన్ని హెూం మంత్రి ప్రశ్నించడం చూస్తుంటే కనీస సెక్యూరిటీ ప్రోటోకాల్స్ ఏరకంగా ఉంటాయో కూడా తెలి యదా అనే అనుమానం కలుగుతోంది. టీడీపీ తొత్తులుగా మారిన పోలీసులకే హెచ్చరిక రా ష్ట్రం లో చట్టానికి బదులుగా టీడీపీకి తొత్తులు గా మారి,చంద్రబాబుకి వాచ్‌మెన్‌లుగా వ్యవహరిస్తున్న పోలీసులను ఉద్దేశించి వైయస్ జగన్ హెచ్చరికగా మాట్లాడారు. వారిని న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టి వారు తొడుక్కున్న యూనిఫారంను తీయిం చేస్తామని చెబితే దానిని వక్రీకరిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ గౌరవంను కాపాడేలా ఆనాడు సీఎంగా వైయస్ జగన్ పనిచేశారు. నేడు కూటమి ప్రభుత్వం మొత్తం పోలీస్ వ్యవస్థనే నీరుగార్చేలా చేస్తోంది. ఇటీవల కాలంలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల సందర్భంగా పోలీసులు అధికార పార్టీ చేతుల్లో కీలుబొమ్మలుగా మారి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారు. రామగిరిలో కూడా స్థానిక ఎస్ఐ కూడా ఇదే తరహాలో ప్రవర్తించా రు. చివరికి వైయస్ఆర్‌సీపీ బీసీ నాయకుడు దారుణ హత్యకు గురవ్వడానికి పోలీసుల ఉదాసీనతే కారణం. ఇటువంటి వారు పోలీస్ యూనిఫారంకే కళంకం. వారు ఎప్పటికైనా చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిందే.

శాంతిభద్రతలను సమీక్షించే సమయం హెూం మంత్రికి లేదు విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లీకూతుళ్లు తీవ్రంగా గాయపడిన ఘటనలో తల్లి మరణించింది. యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే పరామర్శించే తీరిక హెూంమంత్రికి లేకపోయింది. కంచరపాలెంలో మానసిక విక లాంగురాలిపైనా అత్యాచారం జరిగినప్పుడు కూడా హెూంమంత్రి పరామర్శించలేదు. రాజమండ్రిలో దీపక్ అనే టీడీపీ కార్యకర్త వేధింపు లతో నాగ అంజలి అనే ఫార్మాసిస్ట్ ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ఘటన రాష్ట్రమంతా సంచలనం సృష్టించింది. 13 రోజులపాటు చావుబతుకుల మధ్య అంజలి పోరాడి చనిపోయింది. ఆ 13 రోజుల్లో ఏనాడూ అక్కడికొచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలబడి ధైర్యం చెప్పాలని ఈ మహిళా హెూంమంత్రికి అనిపించలేదు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. హెూంమంత్రి అనిత సొంత నియోజకవర్గం పాయకరావుపేట మీదుగానే విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్నా ఆమె పట్టించుకోదు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం వేధింపులను ఒక మహిళ సెల్ఫీ వీడియో ద్వారా ఏకరువు పెట్టింది. రాష్ట్రంలో తనకు న్యాయం జరగదని భావించి కర్నాటకలో ప్రెస్‌మీట్ పెట్టింది. కానీ ఆ ఎమ్మెల్యే మీద కనీసం కేసు కూడా పెట్టలేదు. జనసేన నేత కిరణ్ రాయల్ వేధింపుల గురించి లక్ష్మి అనే మహిళ వరుసగా ప్రెస్‌మీట్లు పెట్టి ఆడియో వీడియోలతో సహా ఆధారాలు చూపించినా చర్యలు తీసుకోలేదు. మా హయాంలో జగనన్న ఇచ్చిన ఇళ్ల పట్టా తీసుకున్న ఆనందాన్ని మీడియాతో పంచుకున్నందుకు ఒక మహిళ లను దారుణంగా ట్రోల్ చేసి ఆత్మహత్య చేసు కునేలా టీడీపీ సోషల్ మీడియా ప్రేరేపించింది. తన బిడ్డలను తల్లి లేని అనాథలను చేసింది. గుంటూరు వెళ్లినప్పుడు మా నాయకులు వైయ స్ జగన్‌ను చిన్న పాప కలిస్తే, ఆ వీడియోలను కూడా టీడీపీ సోషల్ మీడియా ట్రోల్ చేసింది. చిన్న పాప అని కనీసం విచక్షణ పాటించలేదు. టీడీపీదే క్రిమినల్ చరిత్ర కూటమి అధికారంలోకి వచ్చింది మొదలు ఎక్కడా శాంతిభద్రతల పరి రక్షణ జరగడం లేదు. పోలీస్ వ్యవస్థను కక్షపూ రిత రాజకీయాలకు మాత్రమే వాడుతున్నారు. వైయస్సార్సీపీ శ్రేణు లపై అక్రమ కేసులు బనా యించి వేధించడానికి పోలీస్ వ్యవస్థను వాడు కుంటున్నారు. చంద్రబాబుని ఉద్దేశించి దివంగ త ఎన్టీఆర్ క్రిమినల్ అన్నారు. వెన్నుపోటు పొడి చి పార్టీ లాక్కున్నాడని స్వయంగా చెప్పారు. 85 శాతం మంది టీడీపీ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులున్నాయని ఏడీఆర్ సర్వే చెప్పింది. అ లాంటి పార్టీలో ఉండి వైయస్సార్సీపీ క్రిమినల్ పార్టీ అని హెూంమంత్రి చెప్పడం విడ్డూరం. ఐపీఎస్ అధికారులను పేర్లు పెట్టి తిట్టిన చరిత్ర టీడీపీ నాయకులది. పోలీసు లకు వార్నింగ్ ఇచ్చారు. సంఘ విద్రోహ శక్తులని ప్రచారం చేశారు. పోలీసుల మీద దాడులు చేసి వారికి చూపు కోల్పోయేలా చేశారు.వాటికి సంబం ధించి చంద్రబాబు, లోకేష్‌ల తీరును చూపే వీడియోలను కూడా మీడియా సమావేశం ద్వా రా ప్రజలకు చూపిస్తున్నాం.కులం పేరుతో, మ తం పేరుతో, పార్టీల ముద్ర వేసి ఐపీఎస్ అధికా రుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు పో స్టింగులు ఇవ్వకుండా పది నెలల తర్వాత కూ డా ఇప్పటికీ కక్షసాధిస్తున్నారు.



# ప్రభుత్వ విప్.ను కలిసిన ఏ.ఎం.సి వైస్ చైర్మన్..

**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 09 పెన్ పవర్.** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నూతనంగా నియమించబడిన కురుపాం ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీశంకర్ రావు ప్రభుత్వం విప్ మరియు కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయకజగదీశ్వరి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కొత్తగా నియమించబడిన కురుపాం ఏ.ఎం.సి.వైస్ చైర్మన్ గౌరీ శంకర్ ను సాలువ కప్పి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు:- శ్రీకర్, నాయకులు:- అనంత్, ఉపేంద్ర, మణికంఠ. తదితరులు పాల్గొన్నారు



# పాఠశాలలో విద్యార్థులకు చాలీ -చాలని త్రాగునీటి సమస్య.



**గుమ్మలక్ష్మీపురం 09, ఏప్రిల్ పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న ఏకలవ్య గురుకుల సంస్థ ( ఈ.ఎం.ఆర్. సి ) లో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నదని, తల్లిదండ్రుల విద్యా కమిటీ చైర్మన్ నిమ్మక. కృష్ణారావు, మరియు విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు, గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మరియు సర్పంచుల సంఘం అధ్యక్షులు బొత్తాడ.గౌరీ శంకర్రావు, ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏకలవ్య గురుకులం సంస్థ( ఈ. ఎం.ఆర్. సి ) లో వాతావరణాన్ని పరిశీలించి పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్:- వీర్ సింగ్ తో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా,సర్పంచుల సంఘం అధ్యక్షులు బొత్తాడ గౌరీ శంకరరావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఈ.ఎం.ఆర్. సి విద్యాసంస్థలో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని ఆయన అ అన్నారు. అంతేకాకుండా మంచి బిల్డింగ్స్, మంచి తరగతి గదులు,విశాలమైన క్రీడామైదానం, అలాగే ఇంగ్లీష్ మీడియం తో కూడుకున్నటువంటి ఉన్నతమైన విద్యా మరియు విద్యార్థులు తాగడానికి రక్షిత మంచి నీరు సౌకర్యాలు ఉన్నప్పటికీ, విద్యార్థులకు ముఖ్య అవసరాలైన మరుగుదొడ్లకి, స్నానానికి నీరు అందని పరిస్థితి ఉందని తల్లిదండ్రుల తరపున ఆయన ప్రిన్సిపల్ తో చర్చించారు.

ఈ సమస్యను ఉద్దేశించి ప్రిన్సిపల్ వీర్ సింగ్, మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం, కొటికిపెంట, మరియు అనసభద్ర కు సంబంధించిన విద్యార్థిని,విద్యార్థులు 620 మంది ఉన్నారని వాళ్లకు మాత్రం కచ్చితంగా నీటి కొరత ఉందని ప్రిన్సిపల్ సర్పంచులకు వివరణ ఇచ్చారు.

అందువలన సరైన నీటి సరఫరా అందించలేని పక్షంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని మరియు నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణ పరిష్కారానికి గాను తాత్కాలికంగా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, అలాగే
శాశ్వత పరిష్కారంగా కొండ క్రింద బోర్‌వెల్ ఏర్పాటు చేయుటకు సంబంధిత గురుకుల ఉన్నత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున సర్పంచుల సంఘం అధ్యక్షులు గౌరీ శంకర్రావు అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎల్విన్ పేట గ్రామ సర్పంచ్:- చైతన్య స్రవంతి, స్కూల్ చైర్మన్ :-నిమ్మక.కృష్ణారావు, లక్క గూడ సర్పంచ్:- సూర్యారావు, వార్డ్ మెంబర్ :- రవికుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అభినందన సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్.





**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 09 పెన్ పవర్:** మండల కేంద్రంలో గల ఏకలవ్య పాఠశాలలో గుమ్మలక్ష్మీపురం మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు పదవి విరమణ అభినందన సభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంతి జిల్లా విద్యాశాఖ అధికారి సేవలు మరువలేనివని, వారు సహృదయులని, ఎదిగీ ఒదిగే వినయ మూర్తి అని అన్నారు. అన్ని రంగాల వారు ఉపాధ్యాయులను గౌరవిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు, హైమావతి దంపతులకు చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, భీముడు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, జనసేన సమన్వకర్త కద్రక మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మరువాడ గ్రామం లో ప్రకృతి వ్యవసాయ గ్రామసభ







**వంగర పెన్ పవర్ఏప్రిల్ 9**:వంగర మండలం మరువాడ పంచాయతీ లో మరువాడ గ్రామం లో రామ మందిరం వద్ద ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన గ్రామ సభ మండల అగ్రికల్చర్ అధికారి టి. కన్నబాబు ఆధ్వర్యం లో యూనిట్ ఇన్చార్జి ఆర్నేపల్లి సింహాద్రి నాయుడు నిర్వహించారుడం ఏవో కన బాబు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యవసాయము నకు మోతాదును మించి రైతులు ఎరువులువాడటం వలన అధిక పెట్టుబడులు
అవ్వటమే కాకుండా తెగుళ్ళు కూడా రావటాని కి కారణం అవుతుంది అని అంతే కాకుండా
రాను రాను భూమి సారాన్ని కోల్పోతుంది అని
ఆయన అన్నారుప్రకృతి వ్యవసాయ పద్ధతులు లో
దమ్మికి ముందు నవధాన్యాలు వేయడం వలన భూసారం సహజం గాపెరుగుతుంది అని అంతే కాకుండా నవధాన్యాలు(పి ఎం డి ఎస్) వేసి దమ్ములో కలియ దున్నటం వలన ఎరువులు ఉపయోగించవల్సిన పని లేదు అని చీడ పీడలు పంటను ఆశించవు అని నేల గుళ్ళ బారుతుంది ,ఎరలు అభివృద్ధి అవుతాయి అని కలుపు ప్రధాన పంటలో రాదు అని రైతులు కు సూచనలు ఇచ్చారు అనంతరం యూనిట్ ఇన్చార్జి సింహాద్రి నాయుడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో వ్యవసాయం చేయటం వలన పెట్టు బడులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి అని
ఈ పద్ధతి లో పండించిన ఆహార ఉత్పత్తులు తినటం వలన ఆరోగ్యాలు మెరుగు అవుతాయి అని ప్రతి ఒక్కరు ఈ పద్ధతులు పాటించాలి అని అన్నారు. అనంతరం గత సంవత్సరం లో నవధాన్యాలు వేసినరైతులు ఎలా దిగుబడులు సాధించినది తెలయ జేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గాడి కృష్ణ వేణి ఎక్స్ఎంపీటీసీ సింగిరెడ్డి జనార్ధన నాయుడు ఎక్స్ ఎంపిటిసి.సింగిరెడ్డి ఎల్లం నాయుడు
గాడి వెంకయ్యానాయుడు ని డిస్సాలువతో సత్కరించారుజరిగింది సర్పంచ్ ,%ఎజ్్ష% ,లు రైతులు చింత పకీరు ని ఎంపీటీసీ,సింగిరెడ్డి రాంబాబును దుశ్శాలు వతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో %జ ఖ ఖ జూ% పవిత్ర , %అఎతీజూ జ% పోలినాయుడు %జఖీ% తవిటయ్య గ్రామ పెద్దలు రైతులు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది అనంతరం గ్రామం లో ప్రకృతి వ్యవసాయ నినాదాలతో రాలీ నిర్వహించారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పై పారదర్శికంగా దర్యాప్తు చేయాలి...





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 9:**
క్రైస్తవులు పై దాడులు చేస్తే సహించేది లేదు...
క్రైస్తవులు పై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..
చోడవరం నియోజకవర్గం క్రైస్తవ సంఘాలు డిమాండ్...
చోడవరం పట్టణంలో శాంతియుత నిరసన ర్యాలీ
చోడవరం,
క్రైస్తవులు పై మతోన్మాద శక్తులు దాడులు చేస్తే సహించేది లేదని క్రైస్తవ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ నుండి రాజమండ్రి వస్తుండగా అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కి సంబందించిన దర్యాప్తు ను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పారదర్శకంగా చేపట్టాలని బుధవారం చోడవరం పట్టణంలో చోడవరం నియోజకవర్గం క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్సిఎం చర్చ్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదగా కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ గా వచ్చి మానవహారం చేపట్టి తమ నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు పాస్టర్ ఎం. నోవహు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెంది రెండు వారాలు గడుస్తున్న మృతి కి చెందిన వివరాలను పోలీస్ శాఖ తెలియపరచక పోవడం దారుణమన్నారు. ఈ కేసు ను నీరు గార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. క్రైస్తవ సమాజం యావత్తు పాస్టర్ ప్రవీణ్ మృతిని హత్య గా భావిస్తున్నరని ఈ మృతి పై పోలీసులు నిగ్గు తేల్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో అందరి క్షేమం కోసం శాంతి, ప్రేమ, సహనం తో ముందుకు వెళ్తున్న క్రైస్తవులు పై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. అలాగే పాస్టర్ యేసు రాజన్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ వేగవంతం చేయాలన్నారు.సీబీఐ, సిఐడి లతో విచారణ చేపట్టి మృతికి గల కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో క్రైస్తవులు పై దాడులు కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు తీసుకురావాలన్నారు. క్రైస్తవులు కు రక్షణ కల్పించేలా ప్రభుత్వం ముందుకు సాగాలని కోరారు. అలాగే పాస్టర్ ఆకుల మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో క్రైస్తవ సంఘాల నాయకులు నోవహు, భూషణం, ఆకుల, పాస్టర్ ఎం. హెూసన్నా, యేసు రాజన్, బి. యేసుపాదం, బి. రవికుమార్, ఎన్. అజయ్ ప్రసాద్, కృపా శేఖర్, జై ప్రసాద్, అధిక సంఖ్యలో సంఘ కాపరులు, యవ్వనస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పోలీసు ఉద్యోగుల కుటుంబా లకు పోలీసుశాఖలో కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ






**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ,ఏప్రిల్ 9 :**విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగం మరియు పోలీసు స్టేషన్లలో పనిచేస్తూ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన నలుగురు పోలీసు కుటుంబాలకు కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 9న అందజేసారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - విధి నిర్వహణ లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పోలీసు కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వారి కుటుంబంలోని వ్యక్తులకు కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేసామన్నారు. నూతనంగా ఉద్యోగాలు పొందిన బి.తరుణ్ కుమార్, కే.కోమలత,
బి.స్వామినాథ్, సిహెచ్.సాయి రెడ్డిలను జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసుశాఖలో నీతి నిజాయితీ, క్రమశిక్షణతో పని చేయాలని, పోలీసు వ్యవస్థకు మంచి పేరును తీసుకొని రావాలన్నారు. విధుల్లో తక్షణమే జాయిన్ అవ్వాలని, సీనియర్స్ నుండి నిర్వర్తించాల్సిన విధుల గురించి తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. జిల్లా పోలీసుశాఖ లో ఆర్మ్ డ్ రిజర్వు విభాగంలో పని చేసిన బి.వెంకటరావు, ఎఆర్యాచ్చీ, కే.అప్పల నాయు డు, ఎఆర్ హెచ్సి, సివిల్ విభాగంలో పని చేసిన బి.కుమారస్వామి, ఎ.ఎస్.ఐ,సి. హెచ్.చంద్ర శేఖర్, హెచ్సీ అనే నలుగురు పోలీసు ఉద్యో గులు వివిధ అనారోగ్య కారణాలతో ఇటీవల కాలంలో మరణించారన్నారు. పోలీసు సంక్షేమా న్ని దృష్టిలో పెట్టుకొని, వారి కుటుంబాల్లో ఒక్కొక్కరికి, జిల్లా పోలీసుశాఖలో ఏర్పడిన ఖాళీలను అనుసరించి, వారి విద్యార్హతలను పరిశీలించి, ఉద్యోగ నియామక ఉత్తర్వులను జారీ చేసామన్నారు. బి.వెంకటరావుకుమారుడు
తరుణ్ కుమార్ను జిల్లా పోలీసుశాఖలో టైపిస్టు (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) గాను, కే.అప్పల నాయుడు కుమార్తె కోమలతను టైపిస్టుజూని యర్ ఆఫీస్ అసిస్టెంట్ గాను బి.కుమార స్వామి కుమారుడు బి.స్వామినాథ్ ను టైపిస్టు జూని యర్ ఆఫీస్ అసిస్టెంట్ గానుసిహెచ్.చంద్ర శేఖర్ కుమారుడు సిహెచ్.సాయి రెడ్డిను పోలీసు శిక్ష ణ కళాశాలలో లైబ్రేరియన్ గాను నియమించా మన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, డిపిఒ ఎఓ పి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి జూనియర్ సహాయకులు చాముండేశ్వరి, పోలీసు కుటుంబమంది సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ.



**సంతబొమ్మాలి, పెన్ పవర్, ఏప్రిల్ 9.**
జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ. దాసురాజు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ
టీడీపీ సభ్యత్వం పొందిన వారికి రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ ఎంపీపీ సూరాడ.భీమారావు, మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట.లోకేష్, ఎక్స్ సర్పంచ్ కర్రి .రామరెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వారిపై పోలీసుల రైడ్

- **విజయనగర జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 9 :**విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం కాకర్లవలస గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై స్పెషల్ బ్రాంచ్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఏప్రిల్ 9న రైడ్ చేసారు.కాకర్లవలస గ్రామ శివార్లలోగల మామిడితోటలో పేకాట ఆ డుతున్న 15మంది వ్యక్తులను, 15 బైకులు, రూ.1,72,900/- ల నగదు, 15 మొబైల్ ఫోన్లు ను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. పట్టుబ డిన జూదరులు, నగదు, మొబైల్స్, బైకులను తదుపరి చర్యల నిమిత్తం రామభద్ర పురం పోలీ సులకు అప్పగించారు.

## నాటుసారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఎక్స్ సైజ్ పోలీసులు



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -09**:జియ్యమ్మవలస మండలం శిఖబడి గ్రామానికి చెందిన డి. సుందరం అనే వ్యక్తి అక్రమంగా నాటుసారా అమ్ముతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారి సిబ్బంది
ఆ గ్రామానికి చేరుకుని అక్రమంగా నాటుసారా అమ్ముతున్న సుందరం అనే వ్యక్తి వద్ద 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. అతనికి నాటుసారా సరఫరా చేసే బొమ్మాలి అరుణ్ కుమార్ ను అరెస్ట్ చేయవలసి ఉందన్నారు. గ్రామంలో అక్రమంగా నాటుసారా, మద్యం అమ్మినా,తరలించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ శ్రీనివాసరావు హెచ్చరించారు.
ఈ దాడుల్లో ట్రైనీ ఎస్సై చంద్రకాంత్, సిబ్బంది పాల్గొన్నారు

# అందరికీ అందుబాటులో ఉండి పనిచేయాలి



**పద్మనాభం. పెన్ పవర్, ఏప్రిల్ 9 :**అందరికీ అందుబాటులో ఉండి పనిచేయాలని స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు బుధవారం తన నివాసంలో కలిసిన నూతనం గా ఎన్నుకోబడిన కూటమీ అభ్యర్థిగా మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎంపికైన కె రామస్వామి నాయు డు ను అందరినీ కలుపుకొని పనిచేయాలని ఆయన అభినందిస్తూ దుష్వాలువతో సన్మానించారు అలాగే నా సహకారం ఎల్లవేళలా ఉంటుం దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసే న పార్టీ ఇంచార్జ్ సందీప్ . నియోజకవర్గం బూత్ కన్వీనర్ శ్రీనివాసరావు జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ బి వి నాయుడు మండల ప్రధాన కార్య దర్శి ఎం సువారప్పుడు ఉపాధ్యక్షులు. సంతో ష్. ఆనందపురం భీమిలి మండలాల అధ్యక్షు లు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యల పై ఎస్టీ కమీషన్ చైర్మన్ డా : డి.వి.జి . శంకరరావు ఆరా...



**కురుపాం / సాలూరు, పెన్ పవర్, ఏప్రిల్ - 09,**
పార్వతీపురం మన్యం జిల్లా. సాలూరు మండలం లో బుధవారం ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు పర్యటించారు. ముందుగా తాడిలోవ గ్రామం లో గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామానికి వాటర్ ట్యాంకు ఉన్నప్పటికీ నీటి కొరత ఉందని కొత్త వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని తెలియజేశారు.
అలానే కొండపై ఉన్న మారేపాడు గ్రామాన్ని సందర్శించగా గ్రామానికి ముఖ్యంగా రోడ్డు మార్గం, అంగన్వాడి కేంద్రాన్ని అలానే అక్కడ ఉన్న గ్రామస్తులకు వాటర్ ప్రాబ్లం ఉన్నందున అంగవైకల్యంగా చాలామంది ఉండగా వారికి పెన్షన్ రావడంలేద ని కొంతమందికి ఆధార్ కార్డులు, పోడుభూమి పట్టాలు కూడా లేవని చైర్మన్ గారితో చెప్పడం జరిగింది.కొండపై రెండు గ్రామాలు ఉన్నందున అంగన్వాడి కేంద్రాన్ని నియమించమని కోరడం జరిగింది. దీనిపై చైర్మన్ గారు స్పందించి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పాలిక వలస గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ప్రజల్ని వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకో గా గ్రామంలో వారు మా విలేజ్ కు పోడు భూములు ఉన్నప్పటికీ పట్టాలు లేవని అలానే స్మశాన వాటిక ఉన్నప్పటికీ రోడ్డు మార్గం లేనందున వర్షాకాలం సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పడం జరిగింది. అలానే గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్ట్ ని అదే గ్రామానికి చెందిన వారికి ఆ పోస్ట్ ని ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎం.ఆర్. ఓ, ఎంపిడిఒ గ్రామ ప్రెసిడెంట్లు,గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ కష్టంలో.... మా వంతుగా సాయం...

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం...



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 09 :** మండలంలోని ధర్మవరం గ్రామంలో విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కట్టోజుప్రసాద్ కుమారై హైమ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో ఆమెకు ప్రత్తిపాడు విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 16,200 రుపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గానాల గంగాధర్, జిల్లా క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ ధరణాలకోట శ్రీను, ఉపాధ్యక్షుడు ధరణాలకోట వీరబాబు, ఎ.రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేగేశ్వరపురం పంటకోత ప్రయోగం



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 9:**వేగేశ్వరపురం గ్రామంలో రైతు ఎలకల కనకం పొలంలోని సర్వే నెంబర్ 317/1ఏ లో మొక్కజొన్న డెకల్బ్ 9217 విత్తనం పంటకోత ప్రయోగం జరిగినదని ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్ అన్నారు. ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు ఆయన అన్నారు. జోడాల మాట్లాడుతూ తాళ్లపూడిలో మొత్తం వరి 48 పంటకోత ప్రయోగాలు, మొక్కజొన్న 8, పుగాకు 4 ప్రయోగాలు ఈ రబీ సీజన్ లో చేస్తున్నాం అని అన్నారు. ఇప్పటి వరకు 20 శాతం ప్రయోగాలు అయ్యాయని, సరాసరి 45 బస్తాలు వరి దిగుబడి వస్తుందని, రైతులు ప్రయోగాలకు హాజరై వారి పంట దిగుబడులను తెలుసుకోవాలని చెప్పారు. అదే విధముగా ఉదయం 11 లోపు ప్రయోగాలలో పాల్గొవాలని కోరారు. ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని రైతులు, వ్యవసాయ సహాయకులు ఉదయం ఫీల్డ్ లో ఉన్నట్లు ఐతే వడ దబ్బ తగలకుండా ప్రయోగాలను పూర్తి చేసుకోవచ్చు అని సూచించారు. ఈ ప్రయోగంలో రైతు సుధాకర్, వ్యవసాయ సహాయకులు పోశమ్మ , గౌతమి పాల్గొన్నారు.

## శలపాకలో ఆక్వా గ్రామ సభ

**కాజులరు,పెన్‌పవర్,ఏప్రిల్9ః**మండల పరిధిలోని శలపాక గ్రామపంచాయతీ వద్ద బుధవారం ఆక్వా గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభకు స్థానిక గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా మత్స్య శాఖ అధికారి ఆర్.నూకరాజు హాజరై ఆక్వా రైతులకు పలు సూచనలు చేశారు.ఇప్పటివరకు నాన్ ఆక్వా జోన్‌గా ఉన్న పొలాలను,చెరువులను ఆక్వా జోన్‌లోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెసులుబాటు కల్పించిందన్నారు.మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు సంబంధించి చాలా వరకు పొలాలు నాన్ ఆక్వా జోన్‌లో ఉన్నందున చెరువులు తవ్వుకునేందుకు వీలు ఉండేది కాదన్నారు. అయితే ఎవరైనా ఆక్వా చెరువులు తవ్వించుకోవాలంటే గ్రామ సభలో రైతులు దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు.అలాంటి దరఖాస్తులు మత్స్యశాఖ అధికారులు పరిశీలించి నాన్- ఆక్వా జోన్‌లో ఉన్న చెరువులను ఆక్వా జోన్‌లోకి మార్చేందుకు అవకాశం ఉంటుందన్నారు.దరఖాస్తు చేసుకున్నవారికి తవ్వుకునేందుకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరుసగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది , రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్‌డీవో ఆర్.నూకరాజు గ్రామ సభలో ఆక్వా రైతులకు వివరించారు.కావున స్థానిక రైతులు ధృవపత్రాలు అంద జేయాలని సూచించారు.గ్రామ సభలో ఆయనతో పాటు శలపాక నీటిసంఘం ప్రెసిడెంట్ తాడి మాచారెడ్డి (టిఎంఆర్),పంచాయతీ కార్యదర్శి డి.ప్రతాప్,తణుకువాడ కార్యదర్శి పి.రవి ,మత్స్యశాఖ సహాయకులు ఆర్.సురేంద్ర,సచివాలయం సిబ్బంది,స్థానిక రైతులు చంద్రు రుద్ర రావుచౌదరి,దేగల సుబ్రహ్మణ్యం, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రత,రక్షణకు తొలి ప్రాధాన్యత






### మైనరు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యా లను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు, క్షేత్ర స్థాయిలో కఠిన చర్యలు

### రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 9 :**
మహిళలపై జరుగుతున్న నేరాల్లో 20శాతం నే రాలు జిల్లాలో తగ్గుముఖం పట్టేలా చర్యలు చేపట్టిన విజయనగరం జిల్లా ఎస్పీ పనితీరును అభినందించిన రాష్ట్ర మంత్రి వంగలపూడి అని త విజయనగరం, శ్రీకాకుళం మరియు పార్వతీ పురం మన్యం జిల్లాల పోలీసు అధికారులతో రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యుల వంగలపూడి అనిత శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 9న సమీ క్షా సమావేశం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేసిన మంత్రి కు విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీలు కే.వి.మహేశ్వరరెడ్డి, వకుల్ జిందల్ మరియు ఇతర పోలీసు అధికారులు స్వాగతం పలికి, పూల మొక్కలను అందజేసారు. పోలీసు సిబ్బంది నుండి రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ వందనం స్వీకరించగా, తప్పెడ గుళ్ళుతో జాన పద కళా బృందం మంత్రికి స్వాగతం పలికారు. రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ మం త్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహిళ లు, బాలికల భద్రత, రక్షణకు తొలి ప్రాధాన్యత ను కల్పించాలని, మైనరు బాలికలపై జరుగుతు న్న అఘాయిత్యాలను పూర్తి స్థాయిలో అరిక ట్టేందుకు, క్షేత్ర స్థాయిలో కఠిన చర్యలు చేపట్టా లని అధికారులను ఆదేశించారు.పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేలా పోలీసు అధికారులు విధు లు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని, వారి పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు దశల వారీగా అవసర మైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పోలీ సు వాహనాలు,ఫింగర్ ప్రింట్ పరికరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను అందించి, నేర నియంత్రణలో సాంకేతికతను మరింత విస్తృతం గా వినియోగిస్తామన్నారు. నిందితులు శిక్షింపబ డే విధంగా కేసులను దర్యాప్తు చేపట్టాలని, మం చి పోలీసింగుతో నేరస్థులు భయపడే విధంగా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు శక్తి బృందా లు ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వ హించాలన్నారు. స్కూల్స్ నిర్వహించే అవగాహ న కార్యక్రమాల్లో విద్యార్థులకు చట్టాలపై అవగా హన కల్పించాలని, నేరంకు పాల్పడితే ఎటువం టి శిక్షలు విధిస్తారన్న విషయం అర్థమయ్యే రీతి లో వారికి అధికారులు వివరించాలన్నారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక ఒక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన సిబ్బంది ని నియమించి, సైబరు నేరాలను నియంత్రిం చాలని, కేసులను చేధించాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు చేపట్టాలని, గంజాయి,మాదక ద్రవ్యా లు అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన
చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాల యాలు, గృహ సముదాయాలు, గ్రామీణ ప్రాం తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో అంతరాష్ట్ర పోలీసులతో కో-ఆర్డినేషను సమావేశం నిర్వహిస్తామని, నేరాల నియంత్రణ కు కఠిన చర్యలు చేపడతామన్నారు. మైనరు బాలికలపై అఘాయిత్యాలు జరుగుటకు కార ణాలను అన్వేషించాలని,ఆయానేరాల నియం త్రణకు కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ మం త్రి వంగలపూడి అనిత అధికారులను కోరారు.
విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి మాట్లా డుతూ - రేంజ్ పరిధిలో నేర నియంత్రణ చర్య ల్లో భాగంగా గత 10మాసాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు,గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు నివారణ, సైబర్ కేసులు నమోదు, నేరగాళ్లు నేర ప్రవృత్తి గురించి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తూ, నేరాలు అరిక ట్టేందుకు జిల్లా ఎస్పీలు, ఇతర పోలీసు అధికా రులు, సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారన్నారు. గంజాయి సాగును నియంత్రించేందుకు ప్రత్యా మ్నాయ పంటలను ప్రోత్సహించామని, గం జాయి సాగు చేసే వారిపై కేసులు నమోదు చేసా మని రేంజ్ పరిధిలో చేపట్టిన నియంత్రణ చర్య లను రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి రాష్ట్ర మంత్రి వివరించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లా డుతూ - గంజాయి నేరాల్లో సంబంధం ఉన్న నిందితులందరినీ అరెస్టు చేసామన్నారు. మహి ళలపై జరిగే నేరాల్లో 60రోజుల్లోనే దర్యాప్తు పూ ర్తి చేసి, న్యాయ స్థానాల్లో అభియోగ పత్రాలను దాఖలు చేస్తున్నామన్నారు. పోక్సో కేసుల్లో నిందితులు శిక్షింపబడే విధంగా ప్రత్యేకంగా చర్యలు చేపట్టిన ఫలితంగా ఇటీవల కాలంలో 23 కేసుల్లో నిందితులు శిక్షింపబడ్డారన్నారు. వాటిలో మూడు కేసుల్లో 25సం.లు కఠిన కారా గారం విధించబడగా, 9 కేసుల్లో 20సం.లు కారా గార శిక్షలు, రెండు కేసుల్లో 7 సం.లు కంటే ఎక్కువ జైలు, 9 కేసుల్లో 3సం.లు కంటే ఎక్కువ జైలు శిక్షలు విధించారన్నారు. జిల్లాలో 5 శక్తి టీమ్స్ ను నియమించామని,నేరాల నియంత్రణ కు 3000 సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యం చేసుకొని, ప్రస్తుతం ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో 2125 సిసి కెమెరాలను ఏర్పాటు చేసామన్నారు. జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న చర్యల ఫలితంగా గంజాయి అక్రమ రవాణదా రులపై ఉక్కుపాదం మోపామని, 10చోట్ల ప్రతీ రోజూ డైనమిక్ వాహన తనిఖీలు చేపడుతు న్నామని, వివిధ నేరాలకు పాల్పడిన వారిపై 363 హిస్టరీ షీట్లును క్రొత్తగా తెరిచి, వారి కదలి కలపై నిఘా పెట్టామని రాష్ట్ర హెూంమంత్రికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరించారు.
ఈ సమీక్ష సమావేశంలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, పార్వ తీపురం మన్యం జిల్లా ఏఎస్పీ అంకిత సురాన, విజయనగరం అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, శ్రీకాకుళం అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎ స్పీలు సి.హెచ్. వివేకానంద, వివి అప్పారావు, అప్పారావు,శేషాద్రి, రాంబాబు,భవ్య రెడ్డి, రాఘ వులు, శ్రీనివాసరావు, పలువురు సిఐలు, ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మీరు చేసే ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమా...!

- ఎమ్మెల్యే నల్లమిల్లి..



**అనపర్తి పెన్ పవర్ ఏప్రిల్ 9 :** మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి గారు.. మీరు నాపై చేస్తున్న పేకాట, గంజాయి, గ్రాసిమ్ సంబంధించి చేస్తున్న ఆరోపణలపై మీరు బహిరంగ చర్చకు సిద్ధమేనా అంటూ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సవాల్ విసిరారు. అనపర్తి మండలం రామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో
ఆయన మాట్లాడుతూ గ్రాసిమ్ ఇండస్ట్రీ కాలుష్యంతో బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామం క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతుందన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే బలబద్రపురం గ్రామానికి పిల్లల్ని ఇవ్వకుండా చేశారని, గ్రామస్తులను బయోందోళన గురిచేస్తున్నారంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ గతంలో తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.
గ్రాసిం ఇండస్ట్రీ రెండవ దశ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తాను కంపెనీలు తయారయ్యే వివిధ రసాయనాల గురించి వాటి వల్ల ప్రజలకు సంక్రమించే వ్యాధుల గురించి వివరిస్తే, సిమ్నీ నుంచి ఏ విధమైన వాయువులు రావడం లేదు కదా ఈ ప్రాంతం ఇంకెందుకు కాలుష్యం అవుతుంది అంటూ స్వార్థ ప్రయోజనాల కోసం కంపెనీ మలిదశ నిర్మాణానికి వత్తాసు పలికిన పెద్దమనిషి నాపై ఆరోపణలు చేయటం ఎంతవరకు సమంజసమని ఎండగట్టారు. అక్కడి ప్రజల ఆరోగ్యం ముఖ్యమా మీరు కూడగట్టుకునే ఆస్తులు ముఖ్యమా అంటూ ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రైవేటు వైద్య రంగ సంస్థలు ప్రజల ఆరోగ్యాలపై పలు సర్వేలు నిర్వహించి బలబద్రపురం ఆనారోగ్యన పడిందని చెబుతున్న మాజీ ఎమ్మెల్యే కు ఏమి పట్టనట్లుగా ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. పెదపూడి లో దొరికిన గంజాయి కేసులు తమ కార్యకర్త ఉన్నాడంటూ మాజీ ఎమ్మెల్యే హల్చల్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మీ పరిపాలనలో నాటు సారా గంజాయి వ్యాపారులు విచ్చలవిడిగా వ్యాపారం చేసుకున్నప్పుడు మీ నీతి వాక్యాలు ఏమయ్యాయని ప్రశ్నించారు.
ఆ గంజాయి నిందితుడు గురించి, తాను చర్చలు జరిపి ఉంటే బయటపెట్టాలని సెవెన్ విసిరారు. ఇక బిక్కవోలు మండలం ఎంపీపీ విషయానికి వస్తే మాజీ ఎమ్మెల్యేగా మీ దంపతులు అహంకారానికి, మాజీ ఎంపీపీ జ్యోతిర్మయి దంపతుల అహంకారాన్ని భరించలేక బిజెపి జెండా నీడకు చేరిన విషయం మీకు జీర్ణం కావడం లేదన్నారు. ఎంపీపీగా తొస్సిపూడి ఎంపిటిసి తేతలి సుమను ఎంపిక చేయడంతో బేరసారాలు వల్ల, ప్రలోభాలతో లొంగ తీసుకోవడం వల్ల సాధ్యపడిందంటూ ఆరోపణలు చేయడం మీ చేతగానితనం అన్నారు. ఇప్పటికీ మీతోనే కొనసాగుతున్న కొంకుదురు ఎంపీటీసీ పీవీ సత్యనారాయణ రెడ్డి మీడియా ముందుకు వచ్చి ఎవరికో భయపడి, ఎవరి ప్రలోభాలకు లోబడి తాను ఓటింగ్ కు దూరం కాలేదని చెప్పిన తీరు మీకు జీర్ణం కావడం లేదా అంటూ ఎద్దేవా చేశారు. పేకాటల వలన లక్షల రూపాయలు ఎమ్మెల్యే కి చేరుతున్నాయంటూ మీరు చేస్తున్న ఆరోపణలో నిజముంటే పైనుదహరించిన మూడు ఆరోపణలకు మీరు బహిరంగ చర్చకు రాగలరా అంటూ సవాల్ విసిరారు. రుజువులు, సాక్ష్యాలు లేని చౌకబారు ఆరోపణలు చేస్తూ కాలక్షేపం చేస్తే ప్రజలలో చులకన అవుతారని విషయాన్ని గుర్తుంచుకోవాలని, దమ్ము ధైర్యము ఉంటే బహిరంగ చర్చకు రావాలని లేదంటే అన్ని మూసుకుని కూర్చోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఇస్రో యువ శాస్త్రవేత్త శిక్షణకు దండగర్ర విద్యార్థినులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 9:**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ దేశవ్యాప్తంగా 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దండగర్ర కు చెందిన 9వ తరగతి విద్యార్థినులు మైనం ప్రదీప్తి, వీరమళ్ళ పద్మశ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. చంద్రశేఖర్ తెలిపారు. వీరు మే 18 నుండి 31 వరకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పే సెంటర్ లో జరిగే శిక్షణా కార్యక్రమానికి హాజరవ్వనున్నారు. ఉపగ్ర హాలు, రాకెట్ల తయారీ, క్రయోజనిక్ టెక్నాలజీ, రిమోట్ సెన్సింగ్, మినరాలజీ మ్యాపింగ్, డీప్ స్పేస్ నెట్వర్క్, రేడియో టెలి మెట్రీ ట్రాకింగ్,లాండర్స్, రోవర్లు, స్పేస్ ప్రోబ్స్, గగన్యాన్ వంటి వాటిపై శాస్త్రవేత్తలతో ముఖాముఖి శిక్షణ కార్య క్రమానికి హాజరవనున్నారు. దేశవ్యాప్తంగా లక్షా యాభై వేల కు పైగా అప్లికేషన్లు రిజిస్ట్రేషన్ అవ్వగా వాటిలో ఇస్రో 350 మందిని సెలెక్ట్ చేసింది. ఎంపికైన విద్యార్థినులిద్దరూ వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన వారు. భవిష్యత్తులో తమ విజ్ఞా నాన్ని భారత దేశ అభివృ ద్ధికి ఉపయోగించనున్నట్లు తెలిపారు.

## ఆహార పదార్థాల కల్తీ వల్ల క్యాన్సర్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 9:**ఆహార పదార్థాల కల్తీ వల్ల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆత్మబంధువులం సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిగూడెం పట్టణంలోని డిఆర్జి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఉచిత కేన్సర్ పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల్లో అత్యధికంగా కేన్సర్ కేసులు నమోదు అవుతున్నా యన్నారు. ఇటీవల ఉంగుటూరులో నిర్వహిం చిన శిబిరంలో ఆరుగురు కేన్సర్ బాధితులను గుర్తించడం జరిగిందన్నారు. శరీరంలో గెడ్డలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, అశ్రద్ధ చేయడం వల్ల ప్రాణాలపైకి వస్తుందన్నారు. ఆహార పదార్థాల కల్తీని ఆపవలసిన అవసరం ఉందన్నారు. ఒక్క కేన్సర్ పరీక్షకు రూ.10వేల ఖర్చు అవుతుందన్నారు. కేన్సర్ శిబిరాల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఇటువంటి శిబిరాలు తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసినందుకు గర్వపడుతు న్నామన్నారు. ఆత్మ బంధువులం సేవా సంఘం వారికి మరిన్ని సేవలు చేసే అవకాశం కల్పించాలన్నారు. ఆత్మబంధువులం సేవా సంఘం వ్యవస్థాపకులు ఉషాకిరణ్, అధ్యక్షుడు విజ్జు దుర్గాప్రసాద్, బీవీఆర్ కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు, అడబాల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో చెత్త వేస్తే చర్యలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 9:**పంట కాలువ లో చెత్త వేసే వారి మీద చర్యలు తప్పవని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. పెంటపాడు మిడ్ లెవెల్ కాలువ ఆధునీకరణ పనుల గురించి అధికారులతో చర్చించారు. పెంటపాడు మండలం దర్శిపర్రు, వల్లూరుపల్లి, రావిపాడు గ్రామాల్లో కాలువ నియంత్రణ కోసం కాలువలో ఎటువంటి వ్యర్థాలు వెయ్యకుండా చూడాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందని తెలిపారు. కాలువ ఆధునీకరణ పనులు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

కాలువ పూడికలు తీసే సమయంలో రైతులు, గ్రామస్తులు ఇది మన పని , మన సొంత పని అని గ్రహించి పనులు సక్రమంగా చేయించుకునే బాధ్యత గ్రామస్తులు తీసుకోవాలని కోరారు . పంట కాలువలోకి చెత్త వేసే వారి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. ఈయన వెంట కూటమి నాయకులు అధికారులు ఉన్నారు.

## శలపాకలో శరవేగంగా జలజీవన్ పనులు



**కాజులూరు, పెన్‌పవర్,ఏప్రిల్9:**మండల పరిధిలోని శలపాక గ్రామంలో ఇంటింటికి కుళాయి జలజీవనపనులు గ్రామంలో శరవేగంగా జరుగుతున్నాయి.ఇప్పటికే గ్రామంలో 50 శాతం జెజెఎం పనులు పూర్తైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రూపా మీడియాకు తెలిపారు.శలపాక గ్రామపంచాయతీకి సంబంధించి రూ.52.5లక్షలు నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు.ఇప్పటికే మండల పరిధిలోని దుగ్గుదూరు,పల్లిపాలెం, అండ్రంగి,కుయ్యేరు గ్రామాల్లో పైప్‌లైన్లు పూర్తిచేసి,గ్రామానికి ఒక ట్యాంక్ చొప్పున ట్యాంక్ పర్యులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కుయ్యేరు గ్రామంలో రెండు ట్యాంకుల నిర్మాణ దశలో ఉన్నట్లు ఆమె వివరించారు.అలాగే ఉప్పుమిల్లి గ్రామంలో కూడా వర్క్ చేయాల్సి ఉంది ,పంచాయతీ తీర్మానంలో సమస్య ఎదురు కావడంతో అక్కడ వర్క్ జరగడంలేదన్నారు. మండలంలో ఇంకా పలు చోట్ల పైప్‌లైన్లు వేయాల్సి ఉంది.కొన్ని చోట్ల ఇప్పటికే పూర్తిచేయడం జరిగిందన్నారు.శలపాకలో దాదాపు పైప్ లైన్ పనులు పూర్తికావచ్చింది.మరో వారం రోజుల్లో ఇంటింటికి కుళాయి ట్యాప్‌లు బిగించి,కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంద న్నారు.ఎండతీవ్రతను దృష్టిలో పెట్టుకుని తాగునీరు అందించేందుకు జెజెఎం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో తాగునీరు సమస్య తలెత్తకుండా గ్రామ సర్పంచ్ పోతుల గవిరాజు ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్ ఏర్పాటు చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.ప్రతాప్ తెలిపారు.అయితే గ్రామంలో పైప్ లైన్ పనులు ముమ్మరంగా జరగడంతో స్వచ్ఛమైన తాగునీరు త్వరలో ఇంటింటికి అందుతుందనడని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఉద్యోగులు నిబద్ధత కలిగిన భాధ్యత కలిగి ఉండాలి





జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 9:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధత కలిగిన బాధ్యతల్ని నిర్వహించాలని, ఆయా వర్గాల వారికి అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రజలు, అణగారిన, వెనుకబడిన వారి ప్రయోజనాల కోసం చట్టపరమైన, సామాజిక సాధికారత పథకాలపై సమన్వయ శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గంధం సునీత మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అమలు చేయవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని నిరుపేదలకు అందే విధంగా వారిని చైతన్యవంతం చేయాలని అన్నారు. ఎవరు కూడా నిరుపేదలుగా ఉండకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వెనుకబడిన, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, నిరుపేదలు వంటి 7 క్యాటగిరీలుగా విభజించి ఒక్కొక్క క్యాటగిరీలో అనగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన కులాల వారికి ఐదు రకాల ప్రభుత్వ పథకాలను, దివ్యాంగులకు కొన్ని, మహిళలకు కొన్ని పథకాలను ప్రవేశపెట్టి వాటి యొక్క ప్రయోజనాలను పొందే విధంగా చర్యలు తీసుకోవాలని గంధం సునీత స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది అందరూ ఈ పథకాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించిన నాడే ఆశించిన సత్ఫలితాలు వస్తాయన్నారు. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలపై వర్క్ షాప్ నిర్వహించి వారికి పథకాల పట్ల అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ తో మమేకమై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లాలోని వివిధ సమన్వయ శాఖల ప్రభుత్వ శాఖల అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ ఏ.గాయత్రి దేవి, డీఎల్ఎస్ఎ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి, లీగల్ ఎయిడ్ డిప్యూటీ చీఫ్ పీఎంఆర్ ప్రేమ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్.జ్యోతి, ఇతర శాఖల అధికారులు ఎమ్.సుబ్బారావు, పి.వి.డి.ప్రసాద్, యు.రాజు, జాబిన, ఆర్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కలిసికట్టుగా కాపాడుకుందాం



రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి

ఊరు బడి కోసం పోరుబాట కరపత్రం ఆవిష్కరణ

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9:**ప్రభుత్వ విద్యారంగాన్ని అందరం కలిసికట్టుగా కాపాడుకుందామని రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి అన్నారు.ఊరు బడి కోసం పోరుబాట, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

అనే నినాదంతో ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఊరుబడి కోసం పోరుబాట ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి గంగవరంలో ఆవిష్కరించారు.

నానాటికి ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న నమోదును పెంచడానికి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడానికి ఊరు బడిని కాపాడుకోవడానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో అల్లూరు జిల్లా అంతట గ్రామ గ్రామాన పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణ వివరించారు.

ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ గ్రామాల్లో తల్లిదండ్రులను చైతన్యపరిచే కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యదర్శి సూరిబాబు ,రాష్ట్ర కౌన్సిలర్ కొండేదేవి, రంపచోడవరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సనాతన బాబు ,వెంగళరావు, మారేడుమిల్లి ,దేవీపట్నం, గంగవరం మండలాల ప్రధాన కార్యదర్శి చిన్నిబాబు, వెంకటేశ్వరరావు, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున ,మాజీ ఎంపీపీ దాక్టర్ తీగల ప్రభ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లో జరిగిన ఈద్ మీలాన్ కార్యక్రమానికి రాఘవాపురం నుంచి మీర్జాఫర్ అలీ



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:9:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం, ఏపీ నుండి ఢిల్లీ కి మీర్జాఫర్ అలీ, ఆంధ్రప్రదేశ్ ముస్లిం రాష్ట్రీయ మంచ్ నార్త్ జోన్ కన్వీనర్ మీర్జాఫర్ అలీ సయ్యద్ ఈద్ మిలాన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

ఆర్ఎస్ఎస్ లో భాగమైన ఎంఆర్ఎం ఆంధ్రప్రదేశ్ నార్త్ జోన్ ఇంచార్జ్ గా ఢిల్లీలో జరిగిన ఈద్ మిలాన్ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది, ఈ కార్యక్రమంలో

వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్ 2024 జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ , మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లు వల్ల పేదలకు మధ్యతరగతి వారికి అంత మంచే జరుగుతుందని వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లుపై వ్యతిరేకంగా పోరాడుతున్నది ఆస్తులను ఆక్రమించుకున్న మరియు లీజ్ లకు ఇచ్చుకొని వారి జీవితాలు మరియు వారి పిల్లలు భవిష్యత్తులో ఏమవుతాయో అని భయపడే ధనికులు తప్ప మిగిలిన వారు ఎవరు కూడా ఈ వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లుకు వ్యతిరేకులు కాదు ఈ వర్క్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్ వల్ల ప్రతి పేద మధ్యతరగతి ఉపయోగకరంగా మారనుందని తెలియజేశారు, ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నేషనల్ సంపర్క్ రామ్ లాల్ , ఆర్ఎస్ఎస్ నేషనల్ ప్రముఖ ఇంద్రేష్ కుమార్ , నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ షాహిద్ అక్తర్ , ముస్లిం రాష్ట్రీయ మంచి నేషనల్ కన్వీనర్ మరియు సౌత్ ఇండియా ఇన్చార్జి ఇలియాస్ అహ్మద్ , రీజనల్ కన్వీనర్ మహమ్మద్ అబ్బాస్ ఆంధ్రప్రదేశ్ నార్త్ జోన్ కన్వీనర్ సయ్యద్ జాఫర్ అలీ , ఆంధ్రప్రదేశ్ సౌత్ జోన్ కన్వీనర్ అలీ అహ్మద్ మరియు ఎంఆర్ఎం నాయకులు ముస్లిం పెద్దలు అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రగడవరం గ్రామం లో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ వారు మెరుపు దాడులు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:9:**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఈఓ), ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా కొనకళ్ల రాంబాబు, అను వ్యక్తి కి సంబంధించిన ఒక ప్లాస్టిక్ కవర్ లో ఉన్న ఐదు లీటర్ల నాటు సారాయి ను స్వాధీనం చేసుకొని , అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది,

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు , అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

## నిరుపయోగంగా మారిన బస్సు షెల్టర్

**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 9 :** ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్సు షెల్టర్ నిరుపయోగంగా మారిందని స్థానికులు అంటున్నారు.

మండలంలోని కోట గ్రామంలో నిర్మించిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు షెల్టర్ లో కొందరు వ్యక్తులు ట్రాక్టర్ టైర్లు వేయడంతో, అపరిశుభ్రంగా ఉండడంతో ప్రయాణికులు ఎవరు షెల్టర్ లో ఉండడానికి ఆసక్తి చూపించడం లేదని అంటున్నారు. పంచాయతీ కేంద్రమైన కోటలో, సచివాలయం ఉందని సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. రంపచోడవరం నుండి కోటమీదుగా వైరామవరం వరకు ఆర్టీసీ బస్సు రోజుకు మూడుసార్లు సర్వీసులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇకనైనా పంచాయతీ సిబ్బంది స్పందించి నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్ ను ప్రయాణికులకు అనుకూలంగా ఉండే విధంగా శుభ్రపరచాలని పలువురు కోరుతున్నారు.

## శాస్త్రీయ పద్ధతిలోనే ఎలుకలను నివారించవచ్చు

- వ్యవసాయ కళాశాల డీన్ డా. శ్రీనివాస్



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 09 :** రైతులు ఎలుకలు నివారణ శాస్త్రీయ పద్ధతిలో చేయడం వలన వీటి సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. శ్రీనివాస్ అన్నారు.ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరం విద్యార్థులు 'రావెప్' ప్రోగ్రామ్ లో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే జాతీయ సేవా పథకం ప్రత్యేక కార్యక్రమం కోరుకొండ మండలం, శ్రీరంగ పట్నం గ్రామం లో జరుగుతుంది. ఇందులో భాగంగా ఆరవ రోజు బుధవారం ఎలుకల యాజమాన్యం అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలుకలు ప్రస్తుత కాలంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య అని చెప్పారు. గత దశాబ్ద కాలంలో ఎలుకల నివారణ కొరకు రైతులు ఎక్కువ ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఈ నివారణ శాస్త్రీయ పద్ధతిలో చేయడం వలన వీటి సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ఈ అంశం పై అవగాహన కలిగించడానికి కళాశాల నుండి ప్రొఫెసర్ డా. వసంతభాను రైతుల సమక్షంలో ఎలుకల నివారణ మందు ఎలా తయారు చేయాలో విద్యార్థుల ద్వారా చేసి చూపించారు. మనుషులకన్నా ఎన్నో రెట్లు ఎలుకలు ఉన్నాయని, వీటి నివారణ ద్వారా చాలా వరకు పంట దిగుబడి నష్టాన్ని తగ్గించుకోవచ్చు అని చెప్పారు. సామూహికంగా రైతులందరూ ఒకేసారి ఎలుకల నివారణ చేపట్టడం ద్వారా ఎలుకల సంఖ్య గణనీయంగా తగ్గించవచ్చు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.హెచ్.శ్రీనివాస్, డా. సునీత, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బుసరాజుపల్లి గ్రామం లో టీడీపి క్యాంపు కార్యాలయం లో సభ్యత్వ కార్డులు పంపిణీ



**బుట్టాయిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:9:**ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం బుసరాజుపల్లి టీడీపీ క్యాంపు కార్యాలయంలో సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు,

ఏలూరులో జరిగిన వైసీపీ ఆత్మీయ సమావేశంలో కారుమూరి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన గన్ని,

మాజీ మంత్రి కారుమూరి ఒక యూస్ లెస్ ఫెలో,

కారుమూరి వ్యాఖ్యలు రెచ్చ కొట్టేవిధంగా ఉన్నాయి,

పోలీసులని గుడ్డలు ఊడదీసి కొట్టడం అనే మాటలు దేనికి సంకేతం అని జగన్ కి ప్రశ్నలు,

ప్రతిపక్ష హోదా లేకపోయినా మాజీ సీఎం జగన్ కి పూర్తి స్థాయి భద్రత కల్పించాం,

వైసిపి నేతల మాటలు రాష్ట్రంలో శాంతి భద్రతలకి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయి.

# దుర్గ గుడి భూముల లీజు పొడిగింపు వివాదం

**విజయవాడ, ఏప్రిల్ 9, పెన్ పవర్:** విజయవాడలో దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ప్రధాన ప్రాంతంలో ఉన్న దాదాపు ఆరు ఎకరాల భూమి లీజు గడువు ముగియడంతో దానిని మరోమారు పొడిగించాలని లీజుదారుల నుంచి దేవాదాయ శాఖకు ప్రతిపాదనలు అందాయి. అందులో విద్యా సంస్థను నిర్వహిస్తుండటంతో మరో 50ఏళ్లకు పొడిగించాలని లీజుదారులు అభ్యర్థించారు. యాభై ఏళ్లుగా నామమాత్రపు ధరతో ఉన్న దుర్గగుడి భూముల లీజును మరోసారి పొడిగించే ప్రతిపాదనకు దేవాదాయ శాఖ అభ్యంతం తెలిపింది. యాభై ఏళ్ల తర్వాత ఏమి జరుగుతుందో తెలియనందున ఆలయ భూముల్ని సమగ్రంగా సర్వే చేసి వాటిని శాశ్వతంగగా డిజిటల్ రూపంలో భద్రపరిచిన తర్వాత లీజు ప్రక్రియపై ముందుకు వెళ్లాలని ఆ శాఖ కార్యదర్శి కమిషనర్‌ను ఆదేశించారు. ఈ క్రమంలో దుర్గామల్లేశ్వర దేవస్థానం నుంచి పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో 5.90ఎకరాల భూమిని లీజుకు తీసుకున్న సిద్ధార్థ అకాడమీ పేరిట లీజు పొడిగించాలని కొందరు అధికారులు, దేవాదాయ శాఖ అధికారులకు మౌఖికంగా సూచించారు. దీంతో లీజు ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఎస్టేట్స్, లీగల్ విభాగం క్షణ్ణంగా అధ్యయనం చేసి చట్ట ప్రకారం సాధ్యం కాదని తేల్చేశారు. యాబై ఏళ్లకు లీజును పొడిగిస్తే అప్పటికి 100ఏళ్లు పూర్తై యాజమాన్య హక్కుల్ని దేవస్థానం కోల్పోతుందని, భూమికి శాశ్వత యజమానులుగా లీజుదారులు అవుతారని అభ్యంతరం అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో లీజు గడువును తగ్గించి పొడిగించాలనే సూచనలు అందాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజు కొనసాగుతుండటంతో లీజు పొడిగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కొత్తగా మరోసారి లీజుకు తీసుకోవాల్సిందేనని కొత్త చట్టం ప్రకారమే లీజులు పొందాలని వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో దుర్గగుడి భూముల లీజు వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చే బాధ్యత ఇంఛార్జి హెూదాలో ఉన్న ఉన్నతాధికారి భుజాలకు ఎత్తుకున్నారు. పెద్దసార్ ఆదేశించారంటూ అధికారులపై ఒత్తిడి చేయడంతో లిఖిత పూర్వకంగా వివరణలు, ప్రతిపాదనలు ఇస్తే తప్ప తాము ముందుకు వెళ్లలేమని ఆ శాఖ అధికారులు తేల్చేశారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం అవుతుండటంతో దేవాదాయ శాఖ చట్టానికి కొన్నేళ్ల క్రితం మార్పులు చేశారు. పాత చట్టంలో లీజుల పొడిగింపుకు అవకాశం ఉన్నా కొత్త చట్టంలో లీజు పొడిగింపు క్లాజ్ లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజులో ఉన్న భూముల్ని మరోసారి పొడిగించడం ప్రస్తుత చట్టం ప్రకారం సాధ్యం కాదని, అలా చేయాలంటే క్యాబినెట్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిందేనని చెబుతున్నారు. దేవాదాయ శాఖ భూమి లీజు వ్యవహారంపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో తలెత్తే న్యాయవివాదాలకు అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని భయపడుతున్నారు. ఈ క్రమంలో భూముల లీజు పొడిగించాలని ఒత్తిడి చేస్తోన్న అధికారినే ఏ నిబంధన ప్రకారం భూముల లీజు పొడిగించాలో ప్రతిపాదనలు పంపాలని దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. వ్యవసాయేతర భూమిగా వినియోగంలో ఉన్న భూమి విలువను ఎలా నిర్ణయిస్తారో కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు లక్షన్నర లీజుగా చెల్లిస్తుండగా 10శాతం పెంపుదలతో లక్షా 65వేలుగా లీజు ధరను ప్రతిపాదించడంపై కూడా దేవాదాయశాఖ అభ్యంతరం చెబుతోంది. చట్టంలో లీజు పొడిగింపు అవకాశం లేనపుడు బహిరంగంగా జరిగే ప్రక్రియలోనే భూమి ధరను ఖరారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందులో విద్యా సంస్థలు కొనసాగుతుండటంతో బహిరంగ వేలాన్ని మినహాయించినా అద్దె ధరను మాత్రం మార్కెట్ ధరలకు అనుగుణంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. దేవాదాయ శాఖలో ఇన్‌ఛార్జి హెూదాలో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి లీజు వ్యవహారంలో లిఖిత పూర్వకంగా ప్రతిపాదనలు చేయకుండా ముందుకు వెళ్లలేమని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. మౌఖిక ఆదేశాలను పాటిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు తాము బాధ్యత వహించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో గతంలో కానూరు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నంబర్ 282లో ఉన్న 12.39 ఎకరాల భూమిని యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని సిద్ధార్థ అకాడమీ 1997 నవంబర్ 25న కోరగా అప్పట్లో దేవాదాయ శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను గుర్తు చేస్తున్నారు. దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో మార్కెట్ ధరలకు అనుగుణంగా లేకపోతే నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు. 1975-76 భూమిని లీజుకు ఇచ్చినపుడు మొదటి ఆరేళ్లు రూ.6వేల రుపాయలకు లీజుకు ఇచ్చారని తర్వాతి పదేళ్లకు రూ.7వేలు, తర్వాత పదేళ్లు 8వేలు, ఆ తర్వాత పదేళ్లు 9వేలు, ఆ తర్వాత పదేళ్లు 10వేలు, ఆ తర్వాత ఏడాదికి రూ.11వేల అద్దె చెల్లించేలా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం సిద్ధార్థ అకాడమీ పేరిట విజయవాడ మొగల్రాజపురంలోని సర్వే నంబర్ 76లో 8.22 ఎకరాలు, పటమట సర్వే నంబర్ 17లో 5.98ఎకరాల భూమి సిద్ధార్థ అకాడమీ పేరిట లీజుకు ఉంది. 2012 నాటికి ఈ భూముల విలువ రూ.176.34కోట్లుగా నిర్ధారించారు. పటమటలో ఉన్న భూమికి గజం రూ.30వేల చొప్పున రూ.86.83కోట్లు, మొగల్రాజపురంలో ఉన్న భూమికి గజం రూ.22,500 చొప్పున రూ.89.51కోట్లుగా ఉంది. ప్రస్తుతం ఈ విలువలు భారీగా పెరిగాయని దేవాదాయ శాఖకు వచ్చే ఆదాయం ఆ స్థాయిలో లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# సజ్జల స్థానంలో సతీష్ రెడ్డి

**కడప, ఏప్రిల్ 9, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ లో జగన్మోహన్ రెడ్డి విధేయత కలిగిన నేతలు చాలామంది ఉన్నారు. ఆయన చుట్టూ పార్టీకి స్తంభాల వ్యవహరించే నాయకులు ఉన్నారు. అయితే వారిపై 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. విమర్శలు వ్యక్తమయ్యాయి. వారి పేరు చెప్పి చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఆ కీలక నాయకుల్లో ఒకరైన విజయసాయిరెడ్డి సైతం పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేయక ముందు నుంచే ఆయనకు సన్నిహితుడు విజయసాయిరెడ్డి. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఆడిటర్ గా ఉన్న విజయసాయి కాలక్రమంలో జగన్మోహన్ రెడ్డికి అత్యంత నమ్మిన బంటుగా మారిపోయారు. అటువంటి వ్యక్తి పార్టీ నుంచి బయటకు వెళ్లే క్రమంలో అనేక రకాల ఆరోపణలు చేశారు. కోటరీని మార్చుకోకుంటే మాత్రం జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. పరోక్షంగా వైవి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ల పై సంచలన ఆరోపణలు చేశారు విజయసాయిరెడ్డి. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పార్టీలో కీలక నియామకాలు చేపడుతున్నారు. అందులో భాగంగా సజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యతల నుంచి తొలగిస్తుండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత సజ్జల చుట్టూ వివాదాలు నడిచాయి. చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు సజ్జలపై ఆరోపణలు చేశారు. ఆయన తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి మాత్రం సజ్జల రామకృష్ణారెడ్డికి అవకాశం ఇస్తూనే ఉన్నారు. ఏకంగా ఆయనకు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకునే బాధ్యతలు అప్పగించారు. ఇటీవల విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సజ్జలను జగన్మోహన్ రెడ్డి మార్పు చేయడం మాత్రం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవరెడ్డిని సోషల్ మీడియా ఇన్చార్జి పదవి నుంచి తొలగించారు. ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం రాష్ట్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారు. దీంతో జగన్మోహన్ రెడ్డికి తత్వం బోధపడినట్లు అయింది. మరోవైపు సజ్జల రామకృష్ణారెడ్డి ఖాళీ చేసిన రాష్ట్ర సమన్వయకర్త పదవిని తన సొంత నేతకు అప్పగించుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. 2024 ఎన్నికలకు ముందు



టిడిపి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సతీష్ రెడ్డికి ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చారు. సతీష్ రెడ్డి సుదీర్ఘకాలం వైయస్సార్ కుటుంబం పై పోటీ చేస్తూ వచ్చారు. ముందుగా రాజశేఖరరెడ్డి, తరువాత జగన్మోహన్ రెడ్డి లపై పోటీ చేస్తూ వచ్చిన ఆయనకు 2024 ఎన్నికల్లో టికెట్ నిరాకరించారు చంద్రబాబు. ఆ ఎన్నికల్లో బీటెక్ రవికి అవకాశం కల్పించడంతో బయటకు వచ్చేసారు సతీష్ రెడ్డి. అయితే పార్టీ ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో అదే పార్టీలో కొనసాగుతున్నారు. చాలా యాక్టివ్ గా పని చేస్తున్నారు. అందుకే రాష్ట్ర సమన్వయ బాధ్యతలను సతీష్ రెడ్డికి అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. అయితే సజ్జల రామకృష్ణారెడ్డికి వేరే బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. కానీ సజ్జలను రాష్ట్ర సమన్వయకర్త బాధ్యతలు నుంచి తొలగిస్తే మాత్రం ఆయన ఇబ్బంది పడక తప్పదు. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసులకు భయపడి దూరంగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇటువంటి సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం ఆ పదవులను దూరం చేస్తుండడం మాత్రం కొత్త ఆలోచనలు తెరపైకి వస్తున్నాయి. సజ్జలకు పొమ్మనలేక పొగ పెడుతున్నారా అన్న అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి.

# తీరానికి వాడేసుకుంటున్న కూటమి సర్కార్

**కాకినాడ, ఏప్రిల్ 9, పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబు అంది వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుకు సైతం ఆయన ప్రయత్నిస్తూనే ఉన్నారు. అటు కేంద్రం సైతం ఏపీకి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల విషయంలో ఇప్పటికే దూకుడుగా ఉంది ఏపీ ప్రభుత్వం. కొద్ది నెలల కిందట విశాఖ కేంద్రంగా రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ. ఇప్పుడు ఉత్తరాంధ్రలో నేవీకి సంబంధించి యుద్ధ నౌకల కేంద్రంతో పాటు ఆయుధ డిపో ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ విషయంలో చంద్రబాబు అత్యంత చొరవ తీసుకుంటున్నారు. ఇండియన్ నేవీ కి భూములను కేటాయించి.. ఇక్కడ ఏర్పాటు అయ్యేలా కేంద్రాన్ని ఒప్పిస్తున్నారు. తూర్పు కోస్తాప్రాంతంగా విశాఖకు గుర్తింపు ఉంది. ఇప్పటికే నేవీ కార్యకలాపాలకు కేంద్రంగా మారింది విశాఖ నగరం. తూర్పు కోస్తా తీర పరిరక్షణకు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది మొదలు.. నావీ సేవలను విస్తృత పరుస్తూ వస్తోంది. అందులో భాగంగా దేశానికి అవసరమైన యుద్ధ నౌకల తయారీ కేంద్రం, ఆయుధ డిపోను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి స్థలం అవసరం అని కేంద్రం కోరింది. దానికి భూమిని సమకూర్చే పనిలో పడింది చంద్రబాబు సర్కార్. ఈ రెండు ఏర్పాటు అయితే ఏపీకి జాతీయ పరంగా ప్రత్యేక గుర్తింపు దక్కినట్టే. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడే అవకాశం ఉంది. ప్రస్తుతం విశాఖ కేంద్రంగా తూర్పు కోస్తా నావికాదళం కొనసాగుతోంది. దేశంలోనే విస్తృత సేవలు అందిస్తోంది ఈ ప్రాంతీయ కార్యాలయం. ఇప్పుడు మరో ముందడుగు వేసింది. విశాఖకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాంబిల్లిలో యుద్ధనౌకల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది నావికాదళం. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించింది. దీనిపై శరవేగంగా స్పందించింది చంద్రబాబు సర్కార్. అక్కడ భూముల




ఏర్పాటుకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాంబిల్లిలో 32 యుద్ధ నౌకలు నిలిపేలా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అనుసంధానంగా కేంద్ర ప్రభుత్వమే ఒక పోర్టు ఏర్పాటు చేయనుంది. అదే జరిగితే భారీ ఎత్తున ఉద్యోగాల కల్పన జరుగుతుందని నావికాదళం అధికారులు చెబుతున్నారు. ఇంకోవైపు విజయనగరం జిల్లా బాడంగిలో నావికాదళానికి సంబంధించి ఆయుధ డిపో ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో అక్కడ ఒక ఎయిర్పోర్ట్ ఉండేది. కాలక్రమంలో అది కనుమరుగయింది. కానీ ఆ ఎయిర్ క్రాఫ్ట్ భూములు మాత్రం రైతుల ఆధీనంలో ఉన్నాయి. ఒకవైపు అదే జిల్లాలోని భోగాపురంలో అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ నిర్మాణం.. ఇంకోవైపు రైల్వే మార్గం.. మరోవైపు జాతీయ రహదారులు ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని బాడంగిలో నావికాదళం ఆయుధం డిపో ఏర్పాటుకు దేశస్థాయి అధికారులు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

మొత్తానికి అయితే చంద్రబాబు సర్కార్ తీర ప్రాంతాన్ని రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు వినియోగించుకుంటోంది. ఇప్పటికే విశాఖను పర్యాటకంగా, పారిశ్రామిక హబ్ గా మార్చేందుకు చంద్రబాబు సర్కార్ కృత నిశ్చయంతో ఉంది. ఐటీ పరంగా చాలా సంస్థలను ఇక్కడ నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలు అంతర్జాతీయ సంస్థలు సైతం తమ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. ఒకవైపు పారిశ్రామికం, ఇంకో వైపు ఐటి, మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుతో విశాఖ దేదీప్యమానంగా వెలగనుంది. దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల సరసన చేరనుంది.

## బిగ్ బాస్ లోకి అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్



**రాజమండ్రి ఏప్రిల్ 9, పెన్ పవర్:** ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది ఎవరైనా ఉన్నారంటే వారు 'అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్. గత 4 రోజులుగా నెట్టింట వీరిపై ఒకటే ట్రోల్స్, మీమ్స్, క్లారిఫికేషన్ వీడియోస్, అపాలజీ వీడియోస్. చాలాకాలంగా పచ్చళ్ల వ్యాపారం చేస్తూ కస్టమర్లపై బూతులతో విరుచుకుపడడంతో వీరిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ప్రముఖ రియాల్టీ షో బిగ్ బాస్‌లో అలేఖ్య చిట్టి, రమ్య సిస్టర్స్‌లో ఒకరికి ఛాన్స్ వస్తుందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. బిగ్ బాస్ సీజన్ 9 త్వరలోనే కొన్ని నెలల్లో ప్రారంభం కానుండగా.. ప్రతి ఏడాది ఆగస్ట్ లేదా సెప్టెంబర్ ఫస్ట్ వీక్‌లో ప్రోగ్రాం స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో కంటెస్టెంట్స్ ఎంపిక, బిగ్ బాస్ ప్రోగ్రాం నిర్వహణ పనుల్లో టీం ఉంది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన వారికి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు బిగ్ బాస్ ఎంట్రీ దక్కుతుంది. 'అలేఖ్య చిట్టి పికిల్స్' సిస్టర్స్‌పై మీమ్స్, ట్రోల్స్, వీడియోలు 100 మిలియన్స్‌కు పైగా వీడియోలతో ట్రెండ్ అవుతున్నాయి. దీంతో వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని నెట్టింట చర్చ సాగుతోంది. అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్‌లో రీల్స్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న రమ్యకే ఆ అవకాశం ఉంటుందని నెటిజన్లు అంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో ఆమె చేసిన రీల్స్ ఎక్కువగా ట్రెండ్ అవుతుండడమే దీనికి కారణమని చెబుతున్నారు. తాజాగా, జియో హాట్ స్టార్‌లో పికిల్స్‌కు సంబంధించి ఓ సీన్ సైతం వీడియో షేర్ చేశారు. ప్రభాస్ ఛత్రపతి సినిమాలో ఓ సీన్‌తో వీడియో విడుదల చేశారు. తాజాగా, బిగ్ బాస్ ఆదిరెడ్డి కూడా తన యూట్యూబ్ ఛానల్‌లో ఈ విషయంపై స్పందించారు. వారిలో ఒకరు బిగ్ బాస్‌కు రావొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజమండ్రి వేదికగా 'అలేఖ్య చిట్టి పికిల్స్' పేరుతో ముగ్గురు సిస్టర్స్ సుమ కంచర్ల, అలేఖ్య చిట్టి, రమ్య మోక్ష కంచర్ల (రమ్య గోపాలకృష్ణ) సోషల్ మీడియాలో పచ్చళ్ల వ్యాపారం ప్రారంభించారు. వీరిలో రమ్య తన రీల్స్‌తోనూ పాపులర్ అయ్యారు. తమను విమర్శించిన వారిపై అంతేస్థాయిలో సోషల్ మీడియా వేదికగా విమర్శలు సైతం చేశారు. అయితే పచ్చళ్లు ధరలు ఎక్కువగా ఉన్నాయంటూ ప్రశ్నించిన ఓ నెటిజన్‌కు వీరిలో ఓ అమ్మాయి అలేఖ్య అతనిపై బూతులతో విరుచుకుపడింది. ఈ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇదే సమయంలో తమను కూడా అలానే తిట్టిందంటూ మరిన్ని ఆడియో లీక్స్ బయటకు వచ్చాయి. దీంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లపై ట్రోలింగ్ మొదలైంది. అంత దారుణంగా ఎలా తిడతారంటూ కామెంట్స్ చేశారు. దీంతో అక్క సుమ కంచర్ల తాను తిట్టలేదని.. తనను ట్రోల్ చెయ్యొద్దని వేడుకున్నారు. ఈ అంశంపై వివాదం ముదురుతున్న వేళ అలేఖ్య ఎట్టకేలకు సారీ చెప్పారు. తాను తప్పు చేశానని.. తాను ఎవరినైతే ఇప్పటివరకూ తిట్టానో వాళ్లందర్నీ సారీ అడుగుతున్నట్లు ఓ వీడియో విడుదల చేశారు. దీంతో ఈ వివాదానికి ఎండ్ కార్డ్ పడినట్లే అనిపిస్తున్నప్పటికీ ఇంకా ట్రోలింగ్ మాత్రం కొనసాగుతూనే ఉంది.

# రజనీని అడ్డంగా బుక్ చేస్తున్న ఎంపీ

**గుంటూరు, ఏప్రిల్ 9, పెన్ పవర్:** వైసిపి నేతల విషయంలో టిడిపి నేతలు కొంతమంది కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు కొంతమంది టీడీపీ నేతలు గతంలో తమ ఇబ్బంది పెట్టిన నాయకుల విషయంలో వెనక్కు తగ్గడం లేదు. ఈ విషయంలో పల్నాడు జిల్లా ముందుంటుంది. నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు వర్సెస్ చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి విడుదల రజిని ల మధ్య వాతావరణం చినికి చినికి గాలి వానగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎంపీ కంటే మంత్రిగా ఉన్న రజిని పవర్ ఫుల్ గా ఉండేవారు. ఆమె మాటకు వైసీపీ అధిష్టానం వద్ద కాస్త వెయిట్ ఎక్కువగా ఉండేది. దీనితో రజిని ఆడిందే ఆట పాడిందే పాటగా ఉండేది. దీనికి తోడు అధికారులు కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమెకు పెద్ద ఎత్తున సహకరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇలా సహకరించబట్టే ఐపీఎస్ అధికారులను అడ్డం పెట్టుకుని.. ఒక స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి ఏకంగా రెండు కోట్ల రూపాయలు రజనీ తీసుకున్నారు అనేది టీడీపీ ప్రధాన ఆరోపణ. ఇక రజనీ విషయంలో లావు కృష్ణదేవరాయలు ఇప్పుడు దూకుడుగా ఉన్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. లావు కృష్ణదేవరాయలపై ఆరోపణలు చేసిన రజిని ఆ తర్వాత ఎంపీ ఇచ్చిన స్ట్రోక్ కి కంగుతిన్నారు. ఆమె మొదలు పెట్టారని తాను ఆపే ప్రసక్తే లేదని.. ఇది ఎక్కడ వరకు వెళుతుందో చూడాలంటూ లావు కృష్ణదేవరాయలు ఘాటుగా మాట్లాడారు. చాలెంజ్ కు తగ్గట్టు ఇప్పుడు రజిని వ్యవహారాలపై ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమె చేసిన అక్రమాలకు.. సంబంధించి నివేదికలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటుగా కేంద్ర ప్రభుత్వం పెద్దలకు కూడా ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రైతుల భూముల విషయంలో ఆమె అనుసరించిన వైఖరి, పాల్పడిన అక్రమాలపై సాక్షా లతో సహా ఆయన ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఆమె మరిది గోపిని అడ్డం పెట్టుకొని ఆమె పెద్ద ఎత్తున చిలకలూరిపేట నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడ్డారు అనేది ఎంపీ ఆరోపణ. ఇప్పుడు వాటిని రుజువు చేసేందుకు పక్కా.. ఆధారాలతో ఆయన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. తాజాగా చిలకలూరిపేటలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో కొంతమంది రైతులు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు కూడా చేసారు. రజనీ పై చర్యలు తీసుకోవాలని ఆమె మరిది గోపి పై కేసు నమోదు చేయాలని కోరారు. ఇలాగే మరికొన్ని కేసులు బయటకు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించిన వ్యవహారంలో ఏసీబీ అధికారులు గవర్నర్ అనుమతి తీసుకునే కేసు నమోదు చేశారు. దీనితో భవిష్యత్తులో రజనీకి ఇబ్బందులు తప్పవని.. ముఖ్యంగా లావు కృష్ణదేవరాయల నుంచి ఆమె మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని, ఇదే ఆమె రాజకీయ జీవితాన్ని నాశనం చేసినా ఆశ్చర్యం లేదంటూ కొంతమంది కామెంట్ చేస్తున్నారు.

# టీడీపీ నేతలదే హవా...

**విజయనగరం, ఏప్రిల్ 9, పెన్ పవర్:** ఏపీలో కూటమి ఏకపక్ష విజయం దక్కించుకున్న జిల్లాల్లో విజయనగరం ఒకటి. దాదాపు అన్ని నియోజకవర్గాలను కైవసం చేసుకుంది కూటమి. బలమైన బొత్స సామ్రాజ్యం కూలిపోయింది. ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఓటమి చవిచూశారు. అయితే ఇంతటి విజయాన్ని నిలుపుకోలేని స్థితిలో ఉంది కూటమి. అధికారంలోకి వచ్చిన పది నెలలకే విభేదాల పర్వం మొదలైంది. పతాక స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లిమర్లలో పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే వర్సెస్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అన్నట్టు పరిస్థితి మారింది. రెండు పార్టీల అధినాయకత్వాలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఈ ఇద్దరు నేతలు పట్టించుకోవడం లేదు. దీంతో ఇక్కడ కూటమిలో అడ్డగోలు చీలిక కనిపిస్తోంది.

2024 ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరఫున లోకం మాధవి పోటీ చేశారు. టిడిపి శ్రేణులు సహకరించడంతో భారీ మెజారిటీతో గెలిచారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మాధవి టిడిపి శ్రేణులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శ ఉంది. టిడిపిని కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేనలో చేరిన వారికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. తనకంటూ నియోజకవర్గంలో ఒక సొంత క్యాడర్ను తయారు చేసుకునే పనిలో పడ్డట్టు తెలుస్తోంది. 2019లో కేవలం 5000 ఓట్ల వరకు మాత్రమే తెచ్చుకున్నారు మాధవి. అందుకే ముందు జాగ్రత్త చర్యగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ వచ్చారు నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు. తనకే టికెట్ వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. పార్టీ కోసం బాగానే ఖర్చు పెట్టారు. లోకేష్ పాదయాత్ర ముగింపును తన నియోజకవర్గంలో ఏర్పాటు చేయించారు. అయితే ఇక్కడ టిడిపికి మాజీమంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు ఉండేవారు. ఆయన వయోభారంతో పక్కకు తప్పుకోవడంతో బంగార్రాజుకు నియోజకవర్గ టిడిపి బాధ్యతలు అప్పగించారు. దీంతో తనకు టికెట్ ఖాయమని భావించిన కర్రోతు బాగానే కష్టపడ్డారు. పొత్తులో భాగంగా ఈ సీటును జనసేనకు కేటాయించడంతో బాధపడ్డారు. కానీ చంద్రబాబు సముదాయించడంతో జనసేన అభ్యర్థి లోకం మాధవి గెలుపు కోసం కృషి చేశారు. అయితే ఇప్పుడు అదే కర్రోతును నిర్లక్ష్యం చేస్తున్నారు ఎమ్మెల్యే మాధవి. టిడిపి క్యాడర్ తో పాటు నాయకత్వాన్ని నిర్వీర్యం చేసే పనిలో పడ్డారు. అందుకే ఇక్కడ విభేదాలు రోజు రోజుకు ముదురుతున్నాయి. పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఎత్తుకు పైఎత్తులు అన్నట్టు సాగుతున్నాయి.

## జట్టుకు భారంగా మారాడంటూ విమర్శలు... ధోనీపై రాబిన్ ఉతప్ప ఆసక్తికర వ్యాఖ్యలు

- ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేకపోతున్న సీఎస్‌కే
- ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింట ఓటమి
- ధోనీ జట్టుకు భారంగా మారాడనే వ్యాఖ్యలు
- చెన్నై టీమ్‌కు ధోనీ ఎప్పటికీ సమస్య కాదన్న రాబిన్ ఉతప్ప
- ప్రస్తుతం జట్టు మార్పు దశలో ఉందన్న మాజీ ప్లేయర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేక చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) అభిమానులను తీవ్రంగా నిరాశపరుస్తున్న విషయం తెలిసిందే. వరుసగా నాలుగు ఓటములతో ఆ జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. ఆడిన ఐదు మ్యాచ్ లలో ఒక్క విజయం మాత్రమే నమోదు చేసింది. నిన్నటి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)పై చివరి వరకు పోరాడినా విజయాన్ని మాత్రం అందుకోలేక పోయింది. 18 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఇక మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గత నాలుగు మ్యాచుల్లో లోయర్ ఆర్డర్ బ్యాటింగ్‌కు రాగా... నిన్న మాత్రం ప్రమోషన్ పొంది ఐదో స్థానంలో క్రీజులోకి వచ్చాడు. 12 బంతుల్లోనే 27 రన్స్ బాదాడు. కాగా, ఈ మ్యాచ్ ముందు వరకు ధోనీ జట్టుకు భారంగా మారాడనే వ్యాఖ్యలు వినిపించాయి. ఈ నేపథ్యంలో సీఎస్‌కే మాజీ ప్లేయర్ రాబిన్ ఉతప్ప... ఎంఎస్‌డీ విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చెన్నై టీమ్‌కు ధోనీ విషయం ఎప్పటికీ సమస్య కాదని, ప్రస్తుతం జట్టు మార్పు దశలో ఉందని పేర్కొన్నాడు.

రాబిన్ ఉతప్ప మాట్లాడుతూ... "ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. చెన్నై జట్టుకు ఒక భారంగా ధోనీ ఎప్పటికీ మారడు. అతని ఆటతీరులో దూకుడు లేదనే వ్యాఖ్యలు సరికాదు. రాబోయే కాలంలో సీఎస్‌కే నుంచి ఏం ఆశిస్తున్నారనేది ఎంఎస్‌డీకి బాగా తెలుసు. ఇప్పుడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మార్పుల దశలో ఉంది. తప్పకుండా అన్ని సమస్యలకు ముగింపు దక్కుతుందని ఆశిస్తున్నా" అని మాజీ ఆటగాడు అన్నాడు.

## మా లీగ్ మొదలవుతుంది.. IPL వదిలేసి PSL చూస్తారు: పాకిస్థాన్ స్టార్ పేసర్








**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులని అలరించడానికి మరో ధనాధన్ టీ20 లీగ్ సిద్ధంగా ఉంది. మరో రెండు రోజుల్లో పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025 పదో ఎడిషన్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 11న ప్రారంభం కానున్న ఈ టోర్నీ మే 18న ఫైనల్ తో ముగుస్తుంది. ఈ టోర్నీ ప్రారంభానికి ముందు పాకిస్థాన్ లో పండగ వాతావరణం నెలకొంది. తొలిసారి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఐపీఎల్ తో పోటీ పడనుండడం ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ తర్వాత పాకిస్థాన్ సూపర్ లీగ్ ను ఎక్కువగా చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తారు. ఈ సారి రెండు లీగ్స్ క్లాష్ అవ్వడంతో క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ కిక్ లభించనుంది.

ఈ టోర్నీకి ముందు పాకిస్థాన్ స్టార్ ఫాస్ట్ బౌలర్ హసన్ అలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన బోల్డ్ స్టేట్ మెంట్ తో ఆశ్చర్యానికి గురి చేశాడు. హసన్ మాట్లాడుతూ.. "అభిమానులు మా టోర్నమెంట్‌ను చూస్తారు. మా టోర్నమెంట్ లో ఫ్యాన్స్ కు మంచి వినోదం దొరుకుతుంది. మేము పాకిస్థాన్ సూపర్ లీగ్ లో బాగా ఆడితే ప్రేక్షకులు ఐపీఎల్ వదిలేసి మా లీగ్ చూస్తారు". అని చెప్పాడు. హసన్ పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కరాచీ సూపర్ కింగ్స్ తరపున వార్నర్ కెప్టెన్సీలో ఆడనున్నాడు.ఇప్పటివరకు ఈ టోర్నీలో 82 మ్యాచ్ ల్లో 108 వికెట్లు పడగొట్టాడు. మరో 6 వికెట్లు తీస్తే ఈ లీగ్ లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా చరిత్ర సృష్టిస్తాడు. డిఫెండింగ్ ఛాంపియన్స్ గా ఇస్లామాబాద్ యునైటెడ్ బరిలోకి దిగుతుంది. టోర్నీ తొలి మ్యాచ్ లో లాహోర్ ఖలందర్స్ తో ఇస్లామాబాద్ యునైటెడ్ తలపడనుంది. రావల్పిండి వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. రావల్పిండి క్వాలిఫైయర్ 1తో సహా టోర్నమెంట్‌లోని 11 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుంది. లాహోర్‌లోని ఐకానిక్ గడాఫీ స్టేడియంలో ఫైనల్, ఎలిమినేటర్స్ తో సహా మొత్తం 13 మ్యాచ్ లు జరుగుతాయి. కరాచీలోని నేషనల్ స్టేడియం, ముల్తాన్ చెరో ఐదు మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మొత్తం 6 జట్లు (ఇస్లామాబాద్ యునైటెడ్, లాహోర్ ఖలందర్స్,పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్,కరాచీ కింగ్స్, ముల్తాన్ సుల్తాన్స్) టైటిల్ కోసం తలపడనున్నాయి.

## అప్పుడు వరల్డ్ కప్ ఫైనల్.. ఇప్పుడు ఐపీఎల్: యాక్టింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని మార్చేసిన పంత్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో మంగళవారం (ఏప్రిల్ 8) మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై లక్నో సూపర్ జయింట్స్ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన హై స్కోరింగ్ మ్యాచ్ లో 4 పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది.మొదట బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో కోల్‌కతా నైట్ రైడర్స్ 7 వికెట్లను 234 పరుగులు చేసి ఓడిపోయింది. భారీ స్కోర్ కళ్ళ ముందు కనబడుతున్నా కోల్‌కతా పోరాడిన తీరు అద్భుతం. టాపార్డర్ లో సునీల్ నరైన్ (13 బంతుల్లో 30) తో పాటు కెప్టెన్ రహానే (35 బంతుల్లో 61:8 ఫోర్లు, 2 సిక్సర్లు) ధాటిగా ఆడారు. నరైన్ ఔటైనప్పటికీ వెంకటేష్ అయ్యర్ తో రహానే ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. ఇద్దరూ జాగ్రత్తగా ఆడడంతో కేకేఆర్ విజయం దిశగా పయనించింది. 12 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసిన కేకేఆర్ మరో 8 ఓవర్లలో 90 పరుగులు చేస్తే గెలుస్తుంది. చేతిలో 8 వికెట్లు ఉండడంతో కేకేఆర్ విజయం ఖాయమనిపించింది.

ఈ దశలో లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ తన తెలివిని ప్రదర్శించాడు. తనకు తిమ్మిర్లు వచ్చాయని ఫిజియోనీ పిలిపించాడు. దీంతో గ్రౌండ్ లో కాసేపు ఆటకు అంతరాయం కలిగింది. మధ్యలో బ్రేక్ రావడం లక్నోకి బాగా కలిసి వచ్చింది. 13 ఓవర్ నుంచి కోల్ కతా వరుసగా వికెట్లను కోల్పోతూ వస్తుంది. 7 ఓవర్లలో 77 పరుగులు చేయాల్సిన దశలో రహానే ఔట్ కావడంతో కోల్‌కతా ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ తర్వాత వెంటనే రఘువంశీ, రమణ్ దీప్ సింగ్ పెవిలియన్ కు చేరారు. ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్ పెవిలియన్ బాట పట్టడంతో కేకేఆర్ ఓటమి దిశగా పయనించింది. చివర్లో రింకూ సింగ్ పోరాడినప్పటికీ విజయానికి 4 పరుగుల దూరంలో నిలిచిపోయింది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తెలివితేటలు భారత్ కు కప్ అందించడంలో సహాయం చేశాయి. క్లాసెన్, మిల్లర్ మ్యాచ్ ముగించేలా ఉన్న సమయంలో గాయం సాకుతో పంత్ సమయాన్ని వృథా చేశాడు. ఇలా చేయడం టీమిండియాకు అనుకూలంగా మారింది. ఆ నాలుగైదు నిమిషాలలో క్లాసెన్ ఏకాగ్రత కోల్పోయాడు తెలిపాడు. ఫైనల్ తర్వాత తాను కావాలనే యాక్టింగ్ చేశానని పంత్ చెప్పడం విశేషం. మరోసారి ఐపీఎల్ లో పంత్ అదే సీన్ రిపీట్ చేయడం లక్నో విజయానికి కారణమైంది.

# కీర్తి లీగ్ లోనే ఉంది.. రుక్మిణి ఛాన్స్ కొట్టేసింది..!

**ట్రెండీ అవుట్‌ఫిట్‌లో తమన్నా సాసీ లుక్**





మహానటిగా సినీ ప్రియుల మన్నలను పొందిన కీర్తి సురేష్ నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వచ్చింది. ఎలాంటి ఛాలెంజింగ్ రోల్ అయినా కూడా తన దాకా వస్తే పాత్రలో పరకాయ ప్రవేశం చేసి అదరగొట్టేస్తుంది అమ్మడు. ఐతే పెళ్లి తర్వాత ఎవరికైనా అవకాశాలు కాస్త సన్నగిల్లుతాయన్న పరిస్థితి ఉంటుంది. ఐతే కీర్తి సురేష్ విషయంలో కూడా అలాంటిది ఉంటుందని అనుకున్నారు. కానీ ఆమెకు వస్తున్న ఆఫర్లు చూస్తే అది నిజం కాదన్నదని అర్ధమవుతుంది.

ముఖ్యంగా పెళ్లైన కీర్తి సురేష్ ఒక ఆరు నెలలుగా ఎలాంటి కొత్త సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆ టైం లో కీర్తి పని అయిపోయిందని అనుకున్నారు అందరు. కానీ వరుసగా ఆమె సైన్ చేసిన సినిమాల గురించి బయటకు వస్తున్న న్యూస్ లు చూసి అందరు షాక్ అవుతున్నారు. కీర్తి సురేష్ తెలుగులో రెండు భారీ సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది. కీర్తి ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి జత కడుతున్నట్టు టాక్.విజయ్ దేవరకొండతో రవికిరణ్ కోలా డైరెక్షన్ లో వస్తున్న సినిమాలో కీర్తి లక్కీ ఆఫర్ అందుకుంది. ఈ సినిమాలో ముందు సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ ని తీసుకోవాలని అనుకున్నారట. ఆ సినిమా కన్నడలో హిట్టైనా తెలుగులో ఆమెకు సూపర్ ఫ్యాన్స్ ఏర్పడ్డారు. ఈ క్రమంలో రుక్మిణికి రౌడీ హీరో సినిమా ఛాన్స్ వస్తుందని అనుకున్నారు. కానీ ఇప్పుడు రుక్మిణి కాదు ఆ అవకాశం కీర్తి సురేష్ కే ఇచ్చారని తెలుస్తుంది.ఇదే కాదు కీర్తి సురేష్ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ వచ్చింది. బలగం సినిమా చేసిన వేణు యెల్దండి నెక్స్ట్ చేయబోతున్న ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ ఆఫర్ పట్టేసిందట. ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమాలతో అమ్మడు అదరగొట్టబోతుందని టాక్. ఇవే కాదు స్టార్ లీగ్ లో తాను ఉన్నానని అనేలా అమ్మడు ప్రూవ్ చేసుకుంటుంది. తమిళ్ లో మొన్నటిదాకా సినిమాలు చేసిన కీర్తి సురేష్ తెలుగులో చివరగా భోళా శంకర్ సినిమా చేసింది. దసరాలో వెన్నెల పాత్రలో ఇంప్రెస్ చేసిన కీర్తి భోళా శంకర్ తో నిరాశపరచింది. ఇక ఆ తర్వాత నెక్స్ట్ సినిమాలతో మరోసారి ఆకట్టుకోబోతుంది.

**ఖుషీ కపూర్ యొక్క రవిషింగ్ పోజులు**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com